# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 19 డిసెంబర్ 2025 | ■ 13 పేజీలు


3




■ ఘాట్ రోడ్డులో బ్రేక్ ఫెయిల్..
■ డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ప్రమాదం
■ ముగ్గురికి స్వల్ప గాయాలు
■ బస్సులో 30 మంది ప్రయాణికులు
■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం పరందోలిలో సంఘటన
■ సరైన రోడ్డు లేకనేనని ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తుల ఆందోళన

## పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగియడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఫలితాలపై పోస్టుమార్టం మొదలు పెట్టారు. మెజార్టీ గ్రామాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు సర్పంచులుగా విజయం సాధించారు. దీంతో ఎమ్మెల్యేలు విజేతలకు సన్మానాలు చేస్తూ పార్టీ పటిష్టానికి దిశానిర్దేశం చేస్తున్నారు. పలు చోట్ల స్వంత్రులు, కాంగ్రెస్ రెబల్స్ గెలవడంతో వారిని సైతం పార్టీలోకి ఆహ్వానిస్తూ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని, గ్రామాభివృద్ధికి సహకరిస్తామని ఎమ్మెల్యేలు హామీ ఇస్తున్నారు. నియోజకవర్గంలో పట్టు నిలుపుకునేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాటుపడుతున్నారు. మరోవైపు కాంగ్రెస్‌కు ధీటు బీఆర్ఎస్ మద్ధతుదారులు సైతం సర్పంచులుగా గెలవడంతో ఆ పార్టీ నేతలు వారిని చేజారకుండా చూస్తున్నారు. వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఓడిన చోట ఇరుపార్టీలు సమీక్షలు నిర్వహిస్తున్నారు. మొత్తంగా పార్టీ బలోపేతంపైనే నేతలు దృష్టిసారించారు. తాము మద్దతు ఇచ్చిన సర్పంచులు గెలవడంతో వారికి సన్మానాలు చేస్తూ నూతన సర్పంచులకు దిశానిర్దేశం చేస్తున్నారు.

# ఎన్నికల ఫలితాలపై పోస్టుమార్టం..!



■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్ల విభిన్న తీర్పు
■ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల సమీక్షలు
■ ఆశించిన ఫలితాలు రాని నియోజకవర్గాల్లో పట్టు కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేల దృష్టి
■ మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అనుకూల ఫలితాలు
■ పట్టు సాధించిన బీజేపీ పార్టీ ■ స్వతంత్రులు
■ పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టిన నేతలు
■ ఎన్నికల ఫలితాలపై నేతల సమీక్ష

11



2

## ఏఐ పులి సంచారం ప్రచారానికి తెర

■ ఫేక్ వీడియోలతో అధికారులను ఉరుకులు పరుగులు పెట్టించిన ఆకతాయిలు
■ పోలీసులకు అటవీ అధికారుల ఫిర్యాదు ■ ఫొటో షేర్ చేసిన యువకుడి అరెస్టు
■ పులి ఆనవాళ్లు లేవు అసత్య ప్రచారాలు నమ్మొద్దు ■ డీఎఫ్‌వో శివ్ అశిష్ సింగ్..

మంచిర్యాల జిల్లా సీసీసీ టౌన్ షిప్‌లో యూనియన్ బ్యాంకు సమీపంలో రాత్రి పెద్దపులి సంచరిస్తుందని సాయి కిరణ్ అనే వ్యక్తి ఏఐలో పెద్దపులి ఫొటో క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పుకార్లు సృష్టించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు అటవీ క్షేత్ర అధికారి (ఎఫ్ఆర్ఓ) రత్నాకర్ రావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాత్రంతా ఈ ప్రాంతంలో ఉండి వెతికినప్పటికీ ఎలాంటి పులి ఆనవాళ్లు కనిపించలేదన్నారు. సీసీసీ టౌన్ షిప్‌లోకి పులి రాలేదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

## గజగజ

■ రానున్న మూడు, నాలుగు రోజులు పెరగనున్న చలి తీవ్రత
■ 8.5 డిగ్రీల కనిర ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం
■ ఆదిలాబాద్‌లో 9డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు
■ ఆదిలాబాద్, నిర్మల్,కుమ్రంభీం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
■ చలితీవ్రతతో అప్రమత్తంగా ఉండాలని సూచన





13

## కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ

■ హైకోర్టు తీర్పుతోనైనా కనువిప్పు కలగాలి
■ నేషనల్ హెరాల్డ్ కేసులో దశాబ్దకాలంగా కుట్రపూరిత రాజకీయాలతో వేధింపులు
■ ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేశ్..
■ కేంద్ర ప్రభుత్వ తీరు నిరసిస్తూ ఆందోళన
■ బీజేపీ కార్యాలయం ముట్టడిలో ఉద్రిక్తత..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గురువారం కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు చేపట్టారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలను కేంద్ర ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు. ఆదిలాబాద్‌లో బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించిన డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్ సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



## కమీషన్లపై ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేదు

■ అబద్ధాల ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ■ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

## చలి ఎఫెక్ట్.. స్కూల్స్‌టైమింగ్స్‌లో మార్పులు

■ ఉత్తర్వులు జారీ చేసిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





# ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- జిల్లా లక్ష్యం 2500 ఎకరాల విస్తీర్ణం
- సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలి
- ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్షా సమావేశం

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
ఈ నెలాఖరులోగా ఆయిల్ ఫామ్ మొక్కల సాగు యొక్క జిల్లా లక్ష్యాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ ఫామ్ సాగు, యూరియా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్, ఇతర అంశాలపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ మొక్కల సాగు జిల్లా లక్ష్యాన్ని ఈ నెలాఖరు లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా లక్ష్యం 2500 ఎకరాల విస్తీర్ణం కాగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 386 ఎకరాలు మాత్రమే ఆయిల్ ఫామ్ సాగు చేయడం జరిగిందన్నారు. మండలాల అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించి ఆయిల్ ఫామ్ మొక్కల నాన్ సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, నాన్ సబ్సిడీ డిడి లు ఈ నెలాఖరు లోగా సమర్పించాలని ఆదేశించారు. కంపెనీల నుండి రైతులకు మద్దతు అందించాలని, క్షేత్ర స్థాయి సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. అంతకుముందు జిల్లాలో ఆయిల్ పామ్ విస్తీర్ణం విస్తరణ తక్కువగా ఉండటానికి వర్షాధార పరిస్థితులు, నీటి కొరత, అడవి జంతువుల వల్ల కలిగే నష్టం, వంటి వివిధ కారణాలను అధికారులు, కంపెనీల ప్రతినిధులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షిస్తూ, రైతులకు యూరియా ఇబ్బందులు తగ్గించడానికి ప్రభుత్వం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ తీసుకురావడం జరుగుతుందని, ఈ నెల 20వ తేదీ నుండి యాప్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. షాప్‌ల వద్ద వాలంటీర్లు, మండల వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు యాప్ పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. డీలర్ వివరాలు తో స్టాక్ వివరాలు యాప్‌లో కనిపిస్తాయని, రైతులు ఇంటివద్ద నుండే యూరియా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. మొబైల్ నంబర్‌తో లాగిన్ అవుతుందని, పట్టా పాస్ బుక్, పంట, సంబంధిత వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని, బుకింగ్ అనంతరం 24 గంటల్లో రైతు సరుకును తీసుకువెళ్లావలసి ఉంటుందన్నారు. సమస్యలు ఎదురైతే వ్యవసాయ విస్తరణ అధికారులు తెలియజేసి నివృత్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆయిల్ పామ్ తోటలకు చీడపీడలు సోకే ఆస్కారం తక్కువ అన్నారు. మొక్కలు నాటిన నాలుగేళ్ల అనంతరం ఏటా ఎకరానికి 8 నుంచి 12టన్నుల ఆయిల్ పా మ్ కాయల దిగుబడి వస్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగుచేయాలనుకునే రైతులకు మొక్కలకు 90శాతం రాయితీ, డ్రిప్ ఏర్పాటుకు 80 శాతం నుంచి వంద శాతం రాయితీ వస్తుందన్నారు. మొక్కలు ఎదిగే వరకు నాలుగేళ్ల వరకు ఎకరానికి రైతుకు రూ.4,200 చొప్పున ప్రభుత్వం ఇస్తుంద న్నారు. ఒక్కసారి మొక్కలు నాటితే పంట మొద లైనప్పటి నుంచి 30ఏళ్ల పాటు రైతు దిగుబడి పొందుతాడన్నారు. కేవలం నీరు పెట్టి పైపాటు ఎరువులు వేస్తే సరిపోతుందన్నారు. పంట ర్కెటింగ్‌కు దిగులుచెందాల్సిన అవసరం లేకు ండా కంపెనీ వారే పంటను కొంటారన్నారు. ఎకరానికి 50 వరకు ఆయిల్ పామ్ మొక్కలు నా టుకోవాలన్నారు. ఈ పంటలో అంతరపంటలు సాగుచేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, జిల్లా ఉద్యానవన అధికారి నర్సయ్య, జిల్లా సహకార అధికారి మోహన్, వ్యవసాయ, ఉద్యానవన విస్తరణ అధికారులు, ఆయా కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సిబ్బందిని అభినందించిన కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, విజయవంతంగా పూర్తయ్యాయని, ఎన్నికల ప్రక్రియలో కీలకమైన పోలింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, బృందాలకు సమగ్రమైన శిక్షణనందించిన మాస్టర్ ట్రైనర్ల సేవలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేకంగా ప్రశంసించారు. మూడు విడతలలో నిర్వహించిన ఎన్నికలు ఎటువంటి అవాంతరాలు లేకుండా పూర్తి కావడానికి మాస్టర్ ట్రైనర్ల శిక్షణ ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు గురువారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను సన్మానించారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమై నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా సాగడానికి శిక్షణ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, మాస్టర్ ట్రైనర్లు లక్ష్మణ్, రమాకాంత్, రాజశేఖర్, ఆశన్న, ట్రైనింగ్ కోఆర్డినేటర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐ పులి సంచారం
# ప్రచారానికి తెర
### ఏఐలో క్రియేట్ చేసిన వ్యక్తి అరెస్ట్

**మంచిర్యాల, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా సీసీసీ టౌన్ షిప్‌లో యూనియన్ బ్యాంకు సమీపంలో రాత్రి పెద్దపులి సంచరిస్తుందని సాయి కిరణ్ అనే వ్యక్తి ఏఐ లో పెద్దపులి ఫోటో క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పుకార్లు సృష్టించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు అటవీ క్షేత్ర అధికారి (ఎఫ్ఆర్ఓ) రత్నాకర్ రావు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాత్రంతా ఈ ప్రాంతంలో ఉండి వెతికినప్పటికీ ఎలాంటి పులి ఆనవాళ్లు కనిపించలేదన్నారు. సీసీసీ టౌన్ షిప్‌లోకి పులి రాలేదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పులి ఫోటోను క్రియేట్ చేసి సంచరిస్తున్నట్టు పోస్ట్ చేసినట్టు తెలిపారు. ప్రజలను ఆందోళనలకు గురి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవేళ నిజంగా ఎవరికైనా పులి కనిపిస్తే అటవీశాఖ, పోలీసు అధికారులకు లేదా మీడియాకు తెలుపాలని అన్నారు. స్పష్టత లేని పుకార్లను సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి కేసుల బారిన పడవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డీఆర్ఓ ఆజార్, ఎఫ్ఎస్ఓ రామకృష సర్కార్, సతీష్ పాల్గొన్నారు.



# గోదావరిలో మొసళ్ల కలకలం

**మామడ, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మించిన మినీ బ్యారేజ్ వద్ద గల గోదావరి నదిలో మొసళ్లు తిరుగుతున్నాయి. గేట్లు మూయడంతో ముప్పుకు గురైన నాగదేవత, హనుమాన్ ఆలయాల వద్ద గురువారం మొసలి సేద తీరుతూ ప్రజలకు కనిపించడంతో భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో ప్రజలు అటువైపు ఎవరు వెళ్లవద్దని, జాగ్రత్తలు తీసుకోవాలని వీడీసీ సభ్యులు సూచించారు. గోదావరి నదిలో ఈత కొట్టవద్దని, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.



## ఢిల్లీ హైకోర్టు తీర్పుతోనైనా
# బీజేపీకి కనువిప్పు కలగాలి

- నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో దశాబ్దకాలంగా కుట్రపూరిత రాజకీయాలతో వేధింపులు
- ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్




**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
నేషనల్ హెరాల్డ్ కేసు సాకుతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా వేధిస్తోందని ఆరోపిస్తూ ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఆందోళన చేపట్టారు. డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్ నాయకత్వంలో బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు ముఖ్య నాయకులను పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా అక్రమ కేసులతో బీజేపీ ప్రభుత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీని వేధించిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను బీజేపీ వారి గుప్పిట్లో పెట్టుకొని అక్రమ కేసులను బనయిస్తుందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో క్లీన్ చీట్ కేసులతో భయపెట్టాలని చూస్తుందన్నారు. మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ సుజాత, మాజీ ఎంపీ సోయం బాపూరావు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ నర్సయ్య పాల్గొన్నారు.

# రైతు చేనులో సోలార్ బ్యాటరీ చోరీ

**బోథ్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
బోథ్ నియోజకవర్గంలోని కొత్త కరత్వాడా సమీపంలో ఉన్న ఓ రైతు చేనులో నుంచి సోలార్ బ్యాటరీ దొంగిలించిన ఘటన చోటు చేసుకుంది. రైతు సుధాకర్ మాట్లాడుతూ.. వ్యవసాయ భూమిలో ఉన్న పంట కు అడవి పందుల బెడద నుంచి పంటను రక్షించుకోవడానికి సోలార్ పరికరాలను ఏర్పాటు చేశామన్నారు. అయితే గురువారం వచ్చి చూసే సరికి సోలార్ పరికరం బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తు కెళ్ళినట్లు తెలిపారు. పలువురు రైతులు మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం కూడా రైతుల చేలలో ఉన్న పత్తి మూటలు దొంగలు ఎత్తుకెళ్ళిపోయారని.. ఇప్పుడు సోలార్ బ్యాటరీలు దొంగిలిస్తుండడంతో వ్యవసాయ పొలాల్లో ఉన్న పని ముట్లు కూడా ఎక్కడ ఎత్తుకెళ్తారోనని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



# అహల్లాదం పంచని.. పల్లె ప్రకృతి వనం

- కనిపించని ఆహ్లాదం.. పచ్చదనమంతా ఉత్తిదేనా?
- ప్రకృతి వనంలో మొక్కలు.. విరిగిన ఆట వస్తువులు
- నిర్వహణ లేక ముళ్లపొదల్లోనే కనిపిస్తున్న మొక్కలు
- కొరవడిన జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ
- నిర్వహణపై పంచాయతీలకు చిత్తశుద్ధి కరువు



**లోకేశ్వరం, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాల్లో అడుగుపెట్టే నాథుడే కరువయ్యాడు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రకృతి వనాల వైపు పంచాయతీ సిబ్బంది కన్నెత్తయిన చూడడం లేదు. దీంతో పిచ్చిమొక్కలు, ముళ్లపొదల్లోనే పల్లె




ప్రకృతి వనాలు కనిపిస్తున్నాయి. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ప్రజలకు అహల్లాదాన్ని పంచడం లేదు.ప్రభుత్వం పచ్చదనంతో పాటు పల్లె ప్రకృతి వనాల్లో చిన్నారుల కోసం వివిధ రకాల ఆట వస్తువులను ఏర్పాటు చేసింది. అయితే ఏడాదిన్నర క్రితం సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది.పట్టణాల్లోని గార్డెన్లకు దీటుగా గ్రామాల్లోనే పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. స్థానికులు సైతం సెలవు రోజుల్లో కుటుంబ సమేతంగా పల్లె ప్రకృతి వనాలకు వెళ్లి ప్రకృతి అందాలను తిలకించి అస్వాదించారు.పల్లె ప్రకృతి వనాల్లో వివిధ రకాల పూల మొక్కలతో పాటు ప్రత్యేకమైన గడ్డిని ఏర్పాటు చేయడంతో స్థానికులు అనందం వ్యక్తం చేశారు.అనంతరం పల్లె ప్రకృతి వనంలో చిన్నారులు ఆట వస్తువులతో అనందం పొందేవారు. పల్లె ప్రకృతి వనంలోని ఆట వస్తువులు విరిగిపోయాయి. అట వస్తువుల మరమ్మత్తుతో పాటు ప్రకృతి




వనం నిర్వహణకు నిధుల కొరత వల్ల పనులు ముందుకు సాగడం లేదు. ఆటలు అడడానికి ఎంతో ఆశతో వచ్చే చిన్నారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.గ్రామ పంచాయతీ అధ్వర్యంలో పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు ఇతర పనులు చేపట్టిన ఆట వస్తువుల మరమ్మతులు పనులు ముందుకు సాగడం లేదు.ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే ప్రకృతి వనంలోని ఆట వస్తువులకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. అధ్యాత్మిక అనందాన్ని



పొందడంతో పాటు ప్రకృతి అందాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం తరలివస్తుంటారు. ఏది ఏమైనా ముధోల్‌కు మణిహారంగా ఉన్న పల్లె ప్రకృతి వనం పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని స్థానికులు సైతం కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సుప్రియ వివరణ కోరగా పల్లె ప్రకృతి వనంలోని ఆట వస్తువుల మరమ్మతుకు నిధుల కొరత ఉందని త్వరలోనే బాగు చేయిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇప్పటికే గ్రామ పంచాయతీ సిబ్బందిచే పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు పూల మొక్కల చుట్టూ ఉన్న గడ్డిని తీసి వేసామన్నారు.ఉన్నత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు.పల్లె ప్రకృతి వనం నిర్వహణపై దృష్టి సారించామన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి



- అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ నితికా పంత్
- ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై కఠిన చర్యలు
- 6.49 లక్షల మద్యం, గంజాయి, నగదు స్వాధీనం
- బందోబస్తుకు సహకరించిన అధికారులు, సిబ్బంది

**ఆసిఫాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** జిల్లా పరిధిలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుంచి నేటి వరకు జరిగిన ఎన్నికల నిర్వహణలో సహకరించిన ప్రజలు, పోలీసు అధికారులు, ఇతర శాఖల సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సుమారు 800 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు 200 మంది ఇతర శాఖల సిబ్బందితో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల తేదీలు ఖరారైన నాటి నుంచే జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేసినట్లు చెప్పారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురికాకుండా నిరంతర నిఘా కొనసాగించినట్లు వివరించారు.జిల్లా వ్యాప్తంగా చేపట్టిన విస్తృత తనిఖీలలో ఇప్పటి వరకు రూ.22,000 నగదు, రూ.1,88,156 విలువగల 324 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూ.1,94,190 విలువగల 8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం మరియు 90 చీరలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే 18 గంజాయి మొక్కలు, 2.6 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకోగా, వీటి విలువ సుమారు రూ.2,45,000గా అంచనా వేశారు. మొత్తం స్వాధీనం చేసిన సామగ్రి విలువ రూ. 6,49,346గా తెలిపారు.గత ఎన్నికల సమయంలో గొడవలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి ముందస్తుగా 959 మందిపై బైండోవర్ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు అధికారులు, ఇతర శాఖల సిబ్బంది చలి, పగలు, రాత్రి లెక్కచేయకుండా విధులు నిర్వహించారని, ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడి పనిచేశారని ఎస్పీ ప్రశంసించారు. ఎన్నికలు ఇంత ప్రశాంతంగా జరగడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికీ ఆమె అభినందనలు తెలిపారు.



## ఇంద్రాదేవికి ఆదివాసీల పూజలు

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని ఇంద్రాదేవికి డోంగర్ గావ్, తుమ్మగూడ, ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్(జే) గ్రామాల ఆదివాసీలు గురువారం పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వంటకాలు చేసి సహపంక్తి భోజనాలు చేశారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా శ్రీ సత్యసాయి సేవా సమితి

**జన్నారం, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** నిరంతర సేవా కార్యక్రమాలలో భాగంగా స్వామివారి అనుగ్రహ ఆశీస్సులతో ఈరోజు జన్నారం మండలంలోని మల్యాల గిరిజన ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి పాఠశాలల లోని 20 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ నోటుబుక్కులు అందజేశారు. మల్యాల గ్రామంలో నారాయణ దీన లావణ్యకు జీవనోపాధి నిమిత్తం 3600 ఆర్థిక సహాయము అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న జన్నారం గిరిజన ఆశ్రమ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ శివరాజం మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా భావించిన భగవాన్ పుట్టపర్తి సాయిబాబా ఆశయాలను ఆచరణలో పెడుతున్నారు. కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు రాథోడ్ రామ్ సింగ్, గుర్రాల శ్రీనివాస్, రఘునాథం, సతీష్ పాల్గొన్నారు.



## 20న ఉచిత గుండె వైద్య శిబిరం

**నిర్మల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్ తెలిపారు. నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్‌లో గల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి (జిజిఖనా) ఆసుపత్రిలో ఈనెల 20వ తేదీ (శనివారం) చిన్న పిల్లలకు ఉచిత గుండె వైద్య చికిత్సల శిబిరం నిర్వహించబడుతుందన్నారు. గుండె వ్యాధికి సంబంధించిన లక్షణాలున్న పిల్లలు, ముఖ్యంగా ఎదుగుదలలో లోపం, బరువు పెరుగుదల లోపం, ఆహారం తీసుకునే టప్పుడు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నడిచిన, మెట్ల ఎక్కిన, ఆయాసం, అలసట, గుండె నొప్పి, పెదవులు, నాలుక మరియు గోరు నీలం రంగులో మారడం గుండె దడ, గుండె వేగం పెరగడం, లేదా తగ్గడం గతంలో గుండె జబ్బులు ఉన్నట్లయితే 0 నుంచి 18 సంవత్సరాల వయసున్న పిల్లలందరినీ పరీక్షించడం జరుగుతుందని కావున పై లక్షణాలున్న పిల్లలని వైద్య శిబిరానికి తీసుకురావాలన్నారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించబడుతుందని చెప్పారు. గుండె సమస్యలు ఉన్న పిల్లలు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా వైద్యాధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిల్.. తప్పిన పెనుప్రమాదం





## ఘటనలో ముగ్గురికి స్వల్ప గాయాలు

**నార్నూర్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం పరిధిలోని పరందోళి గ్రామంలో బస్సు ప్రమాదం తృటిలో తప్పింది. గురువారం ఉదయం ఆదిలాబాద్ ఆర్టీసీ డీపో నుంచి బస్సు బయలుదేరిన బస్సు నార్నూర్ మండలం ఉమ్రి పరందోలి ఘాట్ వద్ద బ్రేకులు ఫేలై పత్తి చేనులోకి దూసుకెళ్లింది. బస్సు డ్రైవర్ అప్రమత్తమై ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా కంట్రోల్ చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉండగా ముగ్గురికి స్వల్ప గాయాలయినట్లు ప్రయాణికులు తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న నార్నూర్ ఇన్‌చార్జి సీఐ అంజమ్మ ఘటన స్థలానికి చేరుకుని ఘటన స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటన గురించి ప్రయాణికులు, బస్సు డ్రైవర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో బస్సులో ప్రయాణించే ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. నిత్యం జరుగుతున్న బస్సు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి.


# పుష్కర ఏర్పాట్లు సమర్ధవంతంగా నిర్వహించాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

2027లో గోదావరి, 2028లో కృష్ణా పుష్కరాలను పురస్కరించుకొని నది తీర ప్రాంతాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్ధవంతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ, ఎర్నెస్ట్, యంగ్ సంస్థ ప్రతినిధులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర అధికారులు పలు సూచనలు చేశారని, ఏర్పాట్లు, సమన్వయ చర్యలపై సమీక్షించారని తెలిపారు. గోదావరి పుష్కరాలు-2027, కృష్ణా పుష్కరాలు-2028 లను సురక్షితంగా,





సవ్యంగా, భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పుష్కరాల ప్రణాళిక, సమన్వయం, అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖకు అవసరమైన సమగ్ర వివరాలను అందిస్తామని, పుష్కర ఘాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలనలు ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లను సమర్ధవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని, భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా ఈ ఘాట్లను 3 టియర్స్‌గా విభజించడం జరిగిందని తెలిపారు. ఆయా ఘాట్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనను పుణ్యక్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నానఘాట్ల అభివృద్ధి, రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### అర్ధరాత్రి కుక్కల దాడిలో

# 20 గొర్రెలు మృతి

### మరో 10 మేకల పరిస్థితి విషమం

**బోథ్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి కుక్కల దాడిలో 20 గొర్రెలు చనిపోయిన ఘటన నియోజకవర్గంలో చోటుచేసుకుంది. బోథ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నివాసం ఉంటున్న ఏకులారి పోతన్నకు చెందిన దాదాపు 80 మేకలు, గొర్రెలను తన ఇంటి వద్ద ఉన్న మేకల కొట్టంలో ఉంచాడు. అయితే బుధవారం అర్ధరాత్రి మేకల కొట్టంలో ఉన్న గొర్రెల మంద పై కుక్కలు దాడి చేయడంతో దాదాపు 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. అంతేగాకుండా 10 చిన్న మేక పిల్లలు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. వీటి విలువ దాదాపు నాలుగు లక్షల రూపాయల వరకు ఉండడంతో మేకల యజమానితో పాటు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. మేకలు కాస్తూ జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందజేయాలని కుటుంబ సభ్యులు అధికారులను కోరుతున్నారు.

### ఆటోను ఢీకొట్టిన లారీ

# విద్యార్థులకు గాయాలు




**ముథోల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బైంసా మండలం వాడి గ్రామం నుండి గురువారం ఉదయం పాఠశాల విద్యార్థులతో నిండి వస్తున్న ఆటోని, భైంసా పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మూలమలుపు ప్రాంగణంలో గ్యాస్ టాకీలతో గోదాంకి వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న విద్యార్థులకు గాయాలయ్యాయి. దీంతో వారిని హుటాహుటిన పట్టణంలోని పలు ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం

**మంచిర్యాల, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం పెద్దంపేట్ గ్రామ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు తన నివాసం వద్ద గురువారం సన్మానించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించి నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన జాడి వెంకటేష్, ఉప సర్పంచ్ గాడిపెల్లి కవిత రవితో పాటు వార్డు మెంబర్లు జాడి బుచ్చమ్మ, రావుల రవీందర్, అర్క ప్రవీణ్, కొట్టాల లక్ష్మి శ్రీనివాస్, కొండగురుల అనిల్‌లను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.



# జంగుబాయి ఉత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

జంగుబాయి ఉత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఛాంబర్‌లో జంగుబాయి దేవస్థాన కమిటీ ప్రతినిధులతో కలిసి ఉత్సవ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలో దీపస్వరూప కార్యక్రమాలతో ప్రారంభమయ్యే ఉత్సవాలలో 30వ తేదీన మహాపూజ ఉంటుందని తెలిపారు. జనవరి 17, 2026న ముగింపు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన జంగుబాయి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని, ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగుబాయి దేవస్థాన కమిటీ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.





### నూతనంగా ఎన్నికైన

# సర్పంచ్‌లకు ఘన సన్మానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల విశ్వాసంతో గెలుపొందిన బెల్లంపల్లి, నెన్నల్, తాండూర్, కాసిపేట్, వేమనపల్లి, భీమిని, కన్నెపల్లి మండలాల నూతన సర్పంచ్‌లను బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి, గ్రామ స్వయంపాలనకు ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీల బలోపేతానికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాల్సిన బాధ్యత సర్పంచ్‌లదేనన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందన్నారు. పార్టీ, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ఏడు మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'మీ డబ్బు మీ హక్కు' కార్యక్రమంపై 20న శిబిరం




## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

ఈనెల 20 వ తేదీన (శనివారం) కలెక్టరేట్‌లో 'మీ డబ్బు మీ హక్కు' అనే అంశంపై ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు బ్యాంకుల్లో సంవత్సరాలుగా క్లెయిమ్ చేసుకోని డబ్బుకు సంబంధించి అవకాశం కల్పించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బ్యాంకులలో పొదుపు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్స్, బీమాలు క్లెయిమ్ చేసుకునేందుకు ఈ శిబిరం అవకాశం కల్పిస్తుందన్నారు. ద్వారా 10 సంవత్సరాలకు పైబడి బ్యాంకుల్లో క్లెయిమ్ చేసుకుని నిల్వ వివరాలు ఆర్బిఐ ఉద్గం వెబ్ సైట్ లో పొందవచ్చునని పేర్కొన్నారు. నిజమైన హక్కుదారులకు బ్యాంకుల్లోనే డబ్బులు పొందేందుకు ఈ శిబిరం ఆకాశం కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని అవసరమైన వారు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బీసీల డిమాండ్లు పరిష్కరించాలి

**మంచిర్యాల, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ యక్ట్ ఏర్పాటు చేయాలనీ, 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాలనీ, రిజర్వేషన్లు రద్దు చేయాలనీ, బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలనీ, బీసీల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేసి ఎస్సీ, ఎస్టీ లాగే బ్యాక్లాగ్ పోస్టులు బీసీ వర్గాలకు వర్తింపచేయాలనీ, అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింపచేయాలనీ, జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను అమలు చేయాలనీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, కాంట్రాక్టు పారిశ్రామిక రంగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, బిపి మండల్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. మా న్యాయమైన డిమాండ్లను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు వెంకటయ్య, శాఖ పూరి భీమ్సేన్, వేముల అశోక్, చంద్రగిరి చంద్రమౌళి, సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.





## సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
వ్యవసాయంలో వస్తున్నటువంటి ఆధునిక పద్ధతులను, యంత్ర పరికరాలను వినియోగాన్ని అనుసరించి లాభాల బాట పట్టాలని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేతలు రైతులకు సూచించారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద భారత ప్రత్తి పరిశోధన స్థానం, నాగపూర్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన అధిక సాంద్రత ప్రత్తి సాగు ప్రాజెక్ట్‌లో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అధిక సాంద్రత ప్రత్తి సాగుపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేవికే, బెల్లంపల్లి శాస్త్రవేతల సాద్వి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్దతిలో ప్రత్తి సాగు విధానం యాజమాన్య పద్ధతులు, పాటించవలసిన మెలకువలు గురించి వివరించారు. తదనంతరం పత్తిలో వచ్చినటువంటి నూతన యంత్రం కాటన్ షేడ్డర్ గురించి రైతులకు అవగాహన కల్పించి ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. ఈ విదంగా వ్యవసాయంలో వస్తునట్టువంటి నూతన పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేతలు, రైతులు పాల్గొన్నారు.

## 20న స్కూల్ కమిటీ సమావేశాలు

**నిర్మల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈనెల 20న అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎంసి కమిటీల సమావేశం నిర్వహించుకుని పాఠశాల అభివృద్ధిపై చర్చించాలని జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న తెలిపారు. ఈ సమావేశంలో పోషక ఆహారోత్సవం పాఠశాల అభివృద్ధి విద్యా ప్రణాళిక పాఠశాల అవసరాలు అంశాలపై చర్చించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో ఈ సమావేశాలు నిర్వహించుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

## రెండు బైకులు ఢీ: ఒకరి మృతి

**కాసిపేట, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
కాసిపేట మండల కేంద్రంలోని కాసిపేట-1 గని వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం, రెండు బైకులు ఢీకొనడంతో ఒకరి తలకు తీవ్ర గాయమై, అక్కడికక్కడే మరణించారు. గాయపడిన వ్యక్తిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గాంధీ విగ్రహం ఎదుట నిరసన

**నిర్మల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
దేశంలో అధికారుల ఉన్న మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ అగ్ర నాయకులపై కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం గాంధీ పార్క్‌లో నిరసన తెలిపారు. డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ అర్జున్ మంద్ అలీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలున్నారు.



# రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ నితికా పంత్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఎస్పీ మాట్లాడారు. జాతీయలోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీ పడదగు కేసులలో కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 19 నుంచి 21 వరకు ఆసిఫాబాద్, సిర్పూర్(టి) కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ సందరేగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీపై కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైన ట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందన్నారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి, ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని, రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ నితిక పంత్ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా



జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, వ్యక్తుల పై దాడి చేసే కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను, వినియోగించుకోవాలనుకునేవారు సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా కోర్ట్ కానిస్టేబుల్స్ ని సంప్రదించాలని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

# అపురూపం.. ఆనందం.. మధుర క్షణం

### ప్రపంచ కవలల దినోత్సవం రోజు నిర్మల్ జిల్లాలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో కవలల జననం



**నిర్మల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
ప్రపంచవ్యాప్తంగా కవలల దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ, నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్వప్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఒక అరుదైన ఘటన చోటు చేసుకుంది. కవలల దినోత్సవం రోజే ఈ ఆసుపత్రిలో కవల పిల్లలు జన్మించడం అందరిని ఆశ్చర్యానికి, ఆనందానికి గురిచేసింది. గైనకాలజిస్ట్ శైలజ నేతృత్వంలో ఒక గర్భిణికీ విజయవంతంగా ప్రసవం జరగగా, ఆమె కవలలకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న శశికాంత్ మాట్లాడుతూ.. "ప్రపంచ కవలల దినోత్సవం రోజే మా హాస్పిటల్‌లో కవలలు జన్మించడం అనేది చాలా అరుదైన, మర్చిపోలేనిదని వైద్యురాలిగా నాకు ఇది ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని ఇచ్చింది. కవలల దినోత్సవం నాడే వారు పుట్టడం ఆ కుటుంబానికి కూడా ఒక ప్రత్యేక జ్ఞాపకంగా మిగిలిపోతుంది" అని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయం తెలియడంతో హాస్పిటల్ సిబ్బంది, బంధువులు సంబరాలు చేసుకున్నారు. కవలల దినోత్సవం రోజున పుట్టిన ఆ చిన్నారులకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. నిరంతరం అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్ యాజమాన్యాన్ని స్థానికులు అభినందించారు.



## రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ చేసుకోవాలి

### మంచిర్యాల అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో రేషన్ కార్డు దారులందరూ ఈకేవైసీ చేయడంతో నకిలీ రేషన్ కార్డులకు చెక్ పడుతుందని అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి అవుతుందన్నారు. ఆహార భద్రత చట్టం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఈకేవైసీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కేవైసీ ద్వారా లబ్ధిదారులను గుర్తించి 100శాతం ప్రక్రియ పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేవైసీ చేసుకునేందుకు రేషన్ కార్డులో పేర్లు ఉన్న కుటుంబ సభ్యులు తమ వేలి ముద్రలను వేయాల్సి వస్తుందన్నారు. ఆయా పరిధిలోని రేషన్ షాపుల్లో ఈపోస్ యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కేవైసీ త్వరగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి



### ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

**బెజ్జూర్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం సోమిని సర్పంచ్‌గా పెగడపల్లి సరిత తిరుపతి, కాగజ్ నగర్ మండలం బారేగూడ సర్పంచ్‌గా కోటవేణు యాదవ్, ఉప సర్పంచ్‌గా నేరెళ్ళ వెంకటేష్, ఈజ్గాం సర్పంచ్ గా అగ్గి సంగీత శ్రీనివాస్, నజ్రుల్ నగర్ సర్పంచ్ గా బికాస్ ఘరామి, ఉప సర్పంచ్‌గా సమీర్ గుప్తా ఎన్నికయ్యారు. వారిని అభినందించి సన్మానించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామాల్లో సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, పట్టణ అధ్యక్షులు శివ, మండల అధ్యక్షులు అశోక్, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిశు మందిరాలకు పూర్వ విద్యార్థుల విరాళాలు

**నిర్మల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని బుధవార్ పేట్ శిశుమందిర్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు గురువారం విరాళాలు అందించారు. పూర్వ విద్యార్థులు శ్రీకాంత్ భీమేష్ రాజు బద్రి దేవిదాస్ విహార్ ప్రకాష్ కిషన్ తదితర విద్యార్థులు 1,10,000 బెంచ్ లతో పాటు 20000 విలువచేసే టీవీలను విరాళంగా అందించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్ తెలిపారు. విరాళాలు అందించిన దాతలను పాఠశాలలో సన్మానం చేశారు.



## కోతుల సమస్య తీర్చేందుకు నడుం బిగించిన సర్పంచి

**కడెం, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూర్‌లో ఇటీవల సర్పంచ్‌గా గెలిచిన కుమ్మరి రంజిత్ గ్రామంలో కోతుల సమస్య తీర్చేందుకు నడుం బిగించారు. గురువారం తానే స్వయంగా కొండముచ్చు వేషం ధరించి కోతులను తరిమారు. వేషం చూసి కోతులు పరుగెత్తాయి. ఇలాంటివి మరో రెండు తెప్పించి కోతులను రాకుండా చేస్తామని ఆయన అన్నారు.





# బాధ్యులైన అధికారులకు అభినందనలు

## కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరగడంలో బాధ్యత వహించిన అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అభినందనలు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి వెంకటేష్ దోత్రే, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాలను జిల్లా అదనపు ఎన్నికల అదికారి, డీపీవో భిక్షపతి గౌడ్, కార్యాలయ సిబ్బందిని శాలువాతో గురువారం సన్మానించి క ృతజ్ఞతలు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీక ృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందరరేగా వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ మూడు విడతలుగా జరిగిన పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలియపరుస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గురువారం ఆయన మాట్లాడారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా చెల్లించడానికి ప్రభుత్వానికి పరతిపాదనలు పంపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపురం మండల మండల పరిషత అభివ ృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్, జిల్లాలోని ఆసిఫాబాద్ మిషన భగీరథ ఏఈ రాజు ఎన్నికల విధి నిర్వహణలో మ ృతి చెందారని తెలిపారు. రాష్ట్రంలో 11,487 సర్పంచ్, 85,955 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగగా 1,205 సర్పంచ్ స్థానాలు, 25,848 వార్డు స్థానాలకు ఏకగ్రీవం అయ్యాయని, మూడు దశలలో జరిగిన ఎన్నికల్లో 85.30 శాతంతో 1,35,23,137 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకన్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో అధికారుల పాత్ర అభినందనీయమన్నారు. మండల పరిషత్ అధికారులు, ఇత జిల్లా అధికారుల నుంచి నేరుగా నివేదికలు పొందేందుకు నోడల్ అధికారులను నియమించామని అన్నారు. జిల్లా స్థాయిలో పరిశీలకులను నియమించి పటిష్టంగా ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి తగిన సూచనలు చేసేందుకు గాను రాష్ట్ర స్థాయిలో స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శాంతిభద్రత, సౌహార్ధ వాతావరణాన్ని కాపాడేందుకు బీఎన్ఎసెస్ సెక్షన్ 163 ప్రకారం నిషేదాజ్ఞలను అమలు చేశామని తెలిపారు. రూల్ –15 ప్రకారం పోటీ లేని ఎన్నికల ఫలితాన్ని ప్రకటించే ముందు రిటర్నింగ అధికారుల ద్వారా తప్పని సరిగా పాటించాలని అధికారిక నిర్ధారణ విధానాన్ని నిర్దేశించామని వివరించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా అనుకొని ఘటనలు సంభవించిన తక్షణమే పరిష్కరించామని తెలిపారు. మద్య దుకాణాల మూసివేత, పోలింగ్ కేంద్రాల లోపల, బయట చోటు చేసుకున్న అనుకొని ఘటనలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై జోనల్ అధికారుల నుంచి ప్రత్యక్ష సమాచారాన్ని సేకరించి వాటిని వెంటనే గమనించి ఆలస్యం లేకుండా పరిష్కరించామన్నారు. రెండో సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయినందు ఆదర్శ ప్రవర్తన నియమావళి సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందన్నారు.

# కుష్టు నివారణకు జిల్లాలో ఇంటింటా సర్వే

## మంచిర్యాల డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ అనిత




**మంచిర్యాల, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఇంటింటికి తిరిగి సర్వే చేపడుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత తెలిపారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని ఆనంద నిలయం వృద్ధుల ఆశ్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ తో కలిసి జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని ఈ నెల 31 వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లాలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యంగా కుష్టు వ్యాధి మైకోబాక్టీరియం లెప్ట్ అని బ్యాక్టీరియా వల్ల వచ్చే అతి సామాన్యమైన వ్యాధి ఇది అని, చర్మానికి, నరాలకు సోకుతుందనీ, ఇది చాలా నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణాలు బైర్గతం కావడానికి మూడు నుంచి ఐదు సంవత్సరాల వరకు సమయం పడుతుందనీ, కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చుననీ, వ్యాధి రోగులు సామాజిక జీవితం గడపవచ్చునన్నారు. ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా అంగవైకల్యం నుంచి దూరం చేయవచ్చుననీ, ప్రజలందరూ గుర్తుంచుకోవాలని, ఎవరికైనా సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా ఎరుపు రంగు రాయి రంగు కలిగిన మచ్చలు, మచ్చలపైన స్పర్శ ఉండదు, నొప్పి ఉండదు కావున ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు చూయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రెటరీ మహేందర్, సత్యపాల్ రెడ్డి, రాజీవ్ నగర్ వైద్యాధికారీ, డిపిఎంవో రాఘవయ్య, సిహెచ్వోలు వెంకటేశ్వర్లు, నాందేవ్, డెమో బుక్క వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సేవకుడికి సన్మానం

**నిర్మల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** నిర్మల్ పట్టణంలో జాతీయ సమైక్యతను చాటుతూ వివిధ వర్గాలకు అంత్యక్రియలకు సహకారం అందిస్తున్న సామాజిక కార్యకర్త సాగిపోతన్నకు సన్మానం నిర్వహించారు. పట్టణంలోని టీఎన్జీవో కార్యాలయంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ పెన్షన్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్నీ లింగన్న ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదే స్ఫూర్తిగా ముందు వెళ్లాలని పలువురు వక్తలు ఆయన సేవలను కొనియాడారు.



# ప్రధాని దిష్టిబొమ్మ దహనం

**చెన్నూర్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** పార్లమెంట్‌లో ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ గురువారం చెన్నూరు పట్టణంలోని పాత బస్టాండ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1948లో గాడ్సే మహాత్మాగాంధీని శారీరకంగా హత్య చేశాడని, ఇప్పుడు ప్రధాని మోదీ ఆయన పేరును చంపే ప్రయత్నం చేస్తుందన్నారు. కోట్లాది ప్రజలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం ఎంత మాత్రం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం పనిచేయడం లేదని, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈర్ల నారాయణ, నవాజ్, బషీర్, నాగరాజు, అంకగౌడ్, మహేష్, జావీద్, అన్వర్, సలీం, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవు

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి గురువారం తెలియజేశారు. గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల్లో భాగంగా బోథ్, బజార్హత్నూర్ మండలాలలో 11 కేసులను నమోదు అయినట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉందని అనుమతులు లేనిదే ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన బోథ్, బజార్హత్నూర్ మండలాలలో 11 కేసులను నమోదు అయినట్లు వాటి వివరాలు తెలియజేశారు. నిబంధనల అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉందని అనుమతులు లేనిదే ర్యాలీలు, సభలు సమావేశాలు ఊరేగింపులు లాంటివి నిర్వహించరాదని తెలిపారు. ధన్నూర్ బి గ్రామం నందు ఎన్నికలలో ఓటర్లను ప్రలోభం చేయడానికి 40 బాటిల్ల మద్యం తరలిస్తుండగా సమ ప్రవీణ్ రెడ్డి సామ



సాయికిరణ్ రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికలలో విజయం సాధించేందుకు కురుమే అన్నపూర్ణ అనే అభ్యర్థికి అనుకూలంగా నమూనా బ్యాలెట్ పత్రాన్ని అందజేసిన గంగయ్య, గొర్ల లక్ష్మణ్ లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కౌట (బి)గ్రామంలో రోడ్డు పక్కన మద్యం సేవిస్తున్న బిడ్డల రమణయ్య, ఓరుగంటి రాజు, దీకొండ ముఖేష్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరు నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా సూచించారు.

# నేడు బీజేపీ సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం

**నిర్మల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లాలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ సర్పంచులను శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి సన్మానం చేయనున్నట్లు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ సమ్మేళనానికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు జి నాగేష్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పాల్గొంటారని ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు కార్యకర్తలు మద్దతుదారులు పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం

**నిర్మల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా మామడ మండలం, న్యూ సాంగ్వి గ్రామంలో నేడు అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల ఏజెంట్లకు అవగాహన కల్పించారు. గల్ఫ్ దేశాలు వెళ్లే ప్రతి కార్మికుడు శిక్షణ పొంది సర్టిఫికెట్ కలిగి, బీమా పాలసీ చేయించుకొని వెళ్లి, క్షేమంగా తిరిగివచ్చినప్పుడే కుటుంబానికి, దేశానికి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విన్ రెడ్డి, ఉప సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి అనసూయ, వార్డ్ మేంబర్లు, యూనియన్ కోఆర్డినేటర్ కొమ్ము గీత, నాయకులు సుశీల, గంగాధర్, రాజేశ్వర్ పెద్ద ఎత్తున గల్ఫ్ కుటుంబాల సభ్యులు, గల్ఫ్ రిటర్నిలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# 24న 'మీ డబ్బు - మీ హక్కు'పై అవగాహన శిబిరం



**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "మీ డబ్బు-మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 24న ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం కొనసాగనుందన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4న గుజరాత్ గాంధీనగర్‌లో ప్రారంభించారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు ఇది కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా, సంవత్సరాల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు తదితర ఆస్తులను వాస్తవ యజమానులు సులువుగా పొందేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల సొమ్ము యాజమానులకు వెళ్లాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొన్నారు. ఆర్బీఐ, ఐఆర్డీఐఏ, పీఎఫ్ఆర్డీఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, బీమా కంపెనీలు ఉమ్మడిగా శిబిరాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆస్తుల స్వాధీనంపై ప్రజలకు మార్గనిర్దేశం చేయడంతో పాటు, అవసరమైన పత్రాల పరిశీలన, ధృవీకరణ చేసుకోవచ్చని వివరించారు. జిల్లావ్యాప్తంగా ఎన్నో కుటుంబాలకు తెలియకుండానే ఆర్థికపరమైన ఆస్తులు మిగిలి ఉండే అవకాశం ఉందని, ఈ శిబిరం ద్వారా ప్రజలు తమ ఆస్తుల వివరాలు తెలుసుకుని, చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసుకుని, క్లెయిమ్ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్లు ఉన్న పౌరులు, ఆర్బీఐ ఉద్గం వెబ్‌సైట్ ద్వారా సులభంగా వివరాలు సేకరించి, తదుపరి చర్యలు తీసుకోవచ్చని సూచించారు. వెబ్‌సైట్: https://udgam.rbi.org.in ఆర్థిక ఆస్తుల వారసత్వం, చిరునామా మార్పులు, వయోధికులు, నిర్జీవమైన బ్యాంకు ఖాతాలు వంటి కారణాల వల్ల అనేక ఆస్తులు క్లెయిమ్ చేయకుండా ఉండిపోయాయని, ఈ కార్యక్రమం ద్వారా వాటిని తిరిగి యాజమానులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఆస్తులు తనిఖీ చేసుకుని, తగిన పత్రాలతో శిబిరంలో పాల్గొనాలన్నారు.



## ఎన్నికల పరిశీలకులను సన్మానించిన కలెక్టర్

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి అయినందున గురువారం క్యాంపు కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకన్న, వ్యయ పరిశీలకులు విజయలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సన్మానించారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం




**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఎంహెచ్‌ఓ నరేందర్ రాథోడ్ సూచించారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ పీహెచ్సీ పరిధిలో కుష్టు వ్యాధిగ్రస్థుల గుర్తింపు ఉద్యమాన్ని ఆయన ప్రారంభించారు. ఇంటింటి సర్వేలో భాగంగా పలు ఇళ్లకు వెళ్లి అనుమానితులను పరీక్షించారు. శరీరంపై పాలిపోయిన, రాగి రంగు గల స్పర్శ లేని మచ్చలు ఉంటే కుష్టు వ్యాధిగా ఆనుమానించాలన్నారు. జిల్లాలో 1002 బృందాలు సర్వేలో పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఓ రాజారెడ్డి, వామన్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారుల బాధ తట్టుకోలేక కిడ్నీ అమ్ముకున్న రైతు

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్న రుణాన్ని చెల్లించలేక కిడ్నీని అమ్ముకున్న రైతు ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చంద్రపూర్ జిల్లా బ్రహ్మపురి పట్టణ పోలీసులు అందించిన సమాచారం ప్రకారం.. నాగభీడ్ తాలూకా మితూర్ గ్రామానికి చెందిన రైతు రోషన్ కుడే(36) సరైన పంటలు పండక నష్టం రావడంతో బ్రహ్మపురిలోని వడ్డీ వ్యాపారుల నుంచి 2021 ఫిబ్రవరి 2న రూ. లక్ష అప్పుగా తీసుకున్నాడు. వాటితో పశువులను కొని పాల వ్యాపారం ప్రారంభించాడు. మార్చి 31న రూ. 15 వేలు వ్యాపారులకు చెల్లించాడు. కాలక్రమేణా పశువులు మృతిచెందడంతో నష్టం వాటిల్లింది. మిగిలిన రూ.85 వేలు చెల్లించలేకపోయాడు. దీంతో వ్యాపారులు దానికి 20 శాతం వడ్డీతోపాటు చక్రవడ్డీ జోడించి అసలు, వడ్డీ మొత్తం (2025 అక్టోబరు వరకు) రూ.48,53,000 లెక్క చెప్పారు. దీంతో అతను తన ట్రాక్టరు, ద్విచక్రవాహనంతోపాటు ఇంట్లో ఉన్న నగలు అమ్మి ముట్టజెప్పినా అప్పుతీరలేదు. వారు ఒత్తిడి చేయడంతో.. ఎనిమిది నెలల కిందట అతను కాంబోడియా దేశం వెళ్లి రూ.8 లక్షలకు కిడ్నీని విక్రయించి ముట్టజెప్పాడు. అయినా ఇంకా రావాలని ఒత్తిడి చేయడంతో మంగళవారం బ్రహ్మపురి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. పట్టణానికి చెందిన మనీష్ గాట్బాందే, కిషన్ బావన్ కుడే, లక్ష్మణ్ ఉరుకుడేలతోపాటు ప్రదీప్ బావన కుడే, సంజయ్ బల్లార్పురే, సత్యవాన్ బోర్కర్లను అదుపులోకి తీసుకొని వారిని ప్రశ్నిస్తున్నారు.

# సర్పంచులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి



**తలమడుగు, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూ రావు అన్నారు. గురువారం డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ లను తలమడుగు మండల నూతన సర్పంచ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారు నూతన సర్పంచ్‌లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ లు లచ్చంపూర్ సర్పంచ్ సేద్మకి జంగు, కజ్జర్ల సర్పంచ్ నారాయణ రెడ్డి, పల్లి కె సర్పంచ్ లక్ష్మి అశోక్, పునాగూడ సర్పంచ్ హన్మంత్, కొసయి సర్పంచ్ సిడం శైలజ రవి, పల్లి బీ సర్పంచ్ సంజీవ్,కాపర దేవి సర్పంచ్ మెస్రం వినాయక్, సకినాపూర్ సర్పంచ్ నిఖిత నగేష్, లింగి సర్పంచ్ దేవరీ పోచన్న, ఉండం సర్పంచ్ మహేందర్, రత్నపూర్ సర్పంచ్ సులోచన నరేష్, పల్సి బీ సర్పంచ్ లక్ష్మణ్ తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, మండల కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్, సుంకిడి మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



**వాంకిడి, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్, డీఈవో దీపక్ తివారి అన్నారు. గురువారం వాంకిడి మండలం గోయగాం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులు, ప్రీ ప్రైమరీ విభాగం, విద్యార్థుల మాజరు, బోధన ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల అంశాలను పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, సౌచాలయాలు, వంట శాల, ప్రహరి గోడ, ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌషిటక ఆహారం, శుద్ధమైన తాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోదన చేయాలని, తరగతిలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల రికార్డులు, హాజరు పట్టికలు, సమగ్ర శిక్ష విధానాలను సమీక్షించారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులపై దృష్టి సారించాలని చెప్పారు. పరీక్షల దృష్ట్యా ప్రత్యేక విద్యాబోధన అందించాలని తెలిపారు. అదనపు గదులు, అధ్యయన సామగ్రి ఇతర మౌలిక వసతులను కల్పించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సకల సదుపాయాల నడుమ ఏకాగ్రతతో విద్య అభ్యసించేలా వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థులు వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.



## ట్రాక్టర్-కారు ఢీ.. పలువురుకి గాయాలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పరిధిలోని జాతీయ రహదారి పై బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ ఆలయం వద్ద గురువారం రాత్రి ట్రాక్టర్-కారు ఢీ కొన్నాయి. దీంతో రహదారి పై ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ఘటన స్థలానికి రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ చేరుకొని క్షతగాత్రులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.


## పాత్రికేయుడికి పరామర్శ



**ఖానాపూర్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న పాత్రికేయుడు రవీందర్ మోకాలి చికిత్స చేయించుకోవడంతో గురువారం డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమా బొజ్జు పటేల్ పరామర్శించారు. నిర్మల్ లో నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జు మధు అలీ మాజీ జెడ్పిటిసి పత్తిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పార్టీ నాయకులు రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా భోరాజ్ మండలం జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మాండగాడ గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో మృతుడి శరీరం నుజ్జునుజ్జు అయింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వివరాలు తెలియాల్సి ఉంది.




# చలి వణికిస్తోంది

- వణికిస్తున్న చలి-పులి
- సింగిల్ డిజిట్‌కు కనిష్ట ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్‌లో 9 డిగ్రీలు నమోదు
- చిన్నారులు, వృద్ధులకు ఇబ్బందులు

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

జిల్లాపై చలి పంజా విసురుతోంది. శీతల గాలుల ప్రభావంతో కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. జనం గజగజ వణుకుతున్నారు. గత నాలుగు రోజులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో సింగిల్ డిజిట్‌గా నమోదయ్యాయి. ఉదయం పది దాటితే తప్ప బయటకు రాలేని పరిస్థితి ఉండగా సాయంత్రం 5గంటల నుంచే చలిగాలుల ప్రభావం కనిపిస్తోంది. ముఖ్యంగా ఏజెన్సీ, అటవీ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న పల్లెలను మంచు దుప్పటి కప్పేస్తోంది. ప్రజలు చలి మంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు. మరో వైపు చిన్నారులు, వృద్ధులు, అస్తమా రోగులు చలికి ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వేకు వజామున పాల వ్యాపారులు, పేపర్ బాయ్స్, కూరగాయల వ్యాపారులు, మున్సిపల్ స్వచ్ఛ కార్మికులు వణుకుతూనే తమ పనుల్లో నిమగ్నమవుతున్నారు. పొగమంచు కారణంగా ఉదయం వేళలోనూ లైట్లు వేసుకుని నడపాల్సి వాహనదారులు పేర్కొంటున్నారు. రానున్న నాలుగు రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. చలితీవ్రత పెరగడంతో ఉన్ని వస్త్రాలకు డిమాండ్ ఏర్పడింది. జిల్లా కేంద్రంలో వెలిసిన విక్రయ కేంద్రాలు రద్దీగా మారుతున్నాయి. జిల్లాలో బజార్‌హత్నూర్‌లో 8.4డిగ్రీ అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. బోథ్‌లో 9.0, సాత్నాల, నేరడిగొండలో 9.5, సొనాలలో 9.6, భీంపూర్‌లో 9.9, ఆదిలాబాద్ అర్బన్‌లో 10.1, తలమడుగులో 10.3, మావలలో10.4, తాంసిలో 10.8, గుడిహత్నూర్‌లో 11.3, డిగ్రీల సెల్సియస్ నమోదయ్యాయి.

## రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలో మొదలుపెట్టిన రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంసీపీఐయూ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వెంకటేష్ మాట్లాడుతూ.. దుమ్ము ధూళితో ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు వాటర్ ట్యాంకర్ దుమ్ము లేవకుండా నీరు చల్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బజార్ నుంచి బస్సులు రావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.

## లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరికి చెందిన సంగం యశోద గురువారం సాయంత్రం మార్కెట్ యార్డు నుంచి ఇంటి వైపు నడుచుకుంటూ వెళ్తుంది. ఈ క్రమంలో వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో ఆమె కాలుకు గాయాలయ్యాయి. బాధితురాలి భర్త హన్మాండ్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు.

# సోయా కొనుగోలు చేయాలని అంతర్రాష్ట్ర రహదారిపై రైతుల ధర్నా

- మద్దతు తెలిపిన అఖిల పక్షం నాయకులు
- నాలుగు గంటలపాటు నిలిచిన వాహనాలు



**బేల, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

సోయా పంటను కొనుగోలు చేయకపోవడంతోపాటు కొనుగోలు చేసిన సోయాను వెనుకకు పంపించడంపై రైతులు మండిపడ్డారు. ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలోని అంతర్రాష్ట్ర రహదారిపై గురువారం బైఠాయించారు. దీంతో నాలుగు గంటల పాటు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచాయి. ఈ ధర్నాకు అఖిలపక్షం నాయకులు మద్దతు తెలిపారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఒక రైతు రాథోడ్ దేవీదాస్ మూర్ఛ వచ్చి పడిపోయాడు. ఒక రైతు క్వింటాలుకు రూ. 1000 వరకు నష్ట పోవాల్సి వచ్చిందని కన్నీటి పర్యంతమయ్యాడు. పోలీసులు, అధికారులు విషయం తెలుసుకొని ఆందోళన ప్రాంతానికి వచ్చారు. ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షాతో ఫోన్ మాట్లాడి సమస్యలను పరిషరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మారెట్‌లో అమ్ముకునేందుకు తీసుకొచ్చి నెల రోజులుగా కష్టాలు పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఈసారి వర్షాల వల్ల నాకు ఉన్న నాలుగెకరాల్లో మూడెకరాలు సోయా సాగు చేయగా 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయడం లేదన్నారు. దీంతో రైతులందరూ ఇబ్బంది పడుతున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సుహాసిని, బేల మండల బీఆర్ఎస్ నాయకులు దేవన్న, గంభీర్, సతీష్ పవర్, విపిన్ పాల్గొన్నారు.

# భరంపూర్‌లో ఏకగ్రీవ ఎన్నికకు బ్రేక్





- బీఆర్ఎస్ మద్దతు అభ్యర్థి విజయం
- 69 ఏళ్లుగా ఆ గ్రామంలో ఏకగ్రీవాలు

**తలమడుగు, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని భరంపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్(ఎస్టీ రిజర్వు)ను 69 ఏండ్లుగా గ్రామస్తులందరూ ఐకమత్యంగా ఉండి ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటు వేసేవారు కానీ.. సర్పంచ్ ఎన్నికలు ఆ గ్రామంలో జరగలేదు. తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవ ఎన్నికలకు బ్రేక్ పడింది. ఇద్దరు సర్పంచ్ స్థానానికి (ఎస్టీరిజర్వుడ్) నామినేషన్ వేశారు. గ్రామంలో 2258 ఓట్లు ఉండగా 1837 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 1956 తర్వాత ఈసారి బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి మెస్రం దేవురావుకు 1028 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సిడాం లక్ష్మణ్‌కు 728 వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి 300 ఓట్లతో విజయం సాధించాడు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**




**కాగజ్‌నగర్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని వినయ్ గార్డెన్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధి చేసేందుకు సర్పంచ్‌గా మంచి అవకాశం వచ్చిందని పదవిని వినియోగించి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. నియోజకవర్గంలో తన బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలిపే గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అపారమైన విశ్వాసాన్ని కాపాడాలని ఆయన వర్గీయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాసేవే ధ్యేయంగా పని చేయాలి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి
- నూతన సర్పంచులకు సన్మానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**


కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి గ్రామ స్వయం పాలనకు పెద్దపీట వేస్తున్నదని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులను గురువారం బెల్లంపల్లి క్యాంప్ ఆఫీస్ ఆవరణలో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజల విశ్వాసంతో గెలుపొందిన బెల్లంపల్లి, నెన్నల, తాండూర్, కాసిపేట, వేమనపల్లి, భీమిని, కన్నెపల్లి మండలాల నూతన సర్పంచ్‌లను శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అంతరం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి, గ్రామ స్వయంపాలనకు ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల బలోపేతానికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సర్పంచ్‌లకు సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాల్సిన బాధ్యత సర్పంచ్‌లదేనని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని తెలిపారు. పార్టీ, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, ఏడు మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అజిత్ రేసింగ్ లైఫ్..




ప్రముఖ నటుడు అజిత్ ప్రొఫెషనల్ రేసర్ అనే సంగతి తెలిసిందే. ఆయన టీమ్‌కు అంతర్జాతీయంగా మంచి క్రేజ్ ఉంది. అసలు అజిత్‌కు మోటార్ రేసింగ్‌పై ఎప్పుడు ఆసక్తి కలిగింది? యాక్టర్‌గా బిజీగా ఉన్నప్పటికీ రేసింగ్‌లో అంత యాక్టివ్‌గా ఎలా ఉండగలుగుతున్నారు? ఇలాంటి ఎన్నో ఆసక్తికర అంశాలతో ఓ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. అజిత్ రేసింగ్ కెరీర్‌ను తెరపైకి తీసుకురానున్నట్లు దర్శకుడు ఎ.ఎల్. విజయ్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అజిత్ రేసింగ్ ప్రపంచంలో తాను ఓ భాగం కానుండటం ఆనందంగా ఉందన్నారు. అయితే, అది సినిమానా, డాక్యుమెంటరీనా? అనే దానిపై స్పష్టత ఇవ్వలేదు.\ఈ ఏడాది 'విదాముయార్చి' (తెలుగులో పట్టుదల), 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలతో ప్రేక్షకులను అలరించారు అజిత్. తదుపరి సినిమాని ఇంకా ప్రకటించలేదు. రేసింగ్‌లో అజిత్ టీమ్.. దుబాయ్‌లో జరిగిన 24హెచ్‌లో మూడో స్థానం, ఇటలీలో నిర్వహించిన 12హెచ్‌లో మూడో స్థానం, బెల్జియంలో నిర్వహించిన స్పా-ఫ్రాన్‌కోర్‌ఛాంప్స్ సర్క్యూట్‌లో రెండో స్థానంలో నిలిచింది.

# 3000 కోట్లపై కన్నేసిన 'అవతార్ 3'



ప్రస్తుతం పాన్ వరల్డ్ ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమానే "అవతార్: ది ఫైర్ అండ్ యాష్". దర్శకుడు జేమ్స్ కేమెరూన్ తెరకెక్కించిన ఈ గ్రాండ్ విజువల్ ట్రీట్ కోసం అభిమానులు ఓ రేంజ్ లో ఎదురు చూస్తున్నారు. ఇక ఈ సినిమా ఆల్రెడీ పలు దేశాల్లో మొదలైంది. ఇలా ప్రపంచ వ్యాప్తంగా ఒక భారీ ఓపెనింగ్ ని కన్నేసినట్టు తెలుస్తుంది. వరల్డ్ వైడ్ ఈ సినిమా ఈజీగా 340 మిలియన్ డాలర్స్ కి పైగా గ్రాస్ తో మొదలవుతుందట.దీనితో మొదటి మూడు రోజుల్లోనే ఈ సినిమా ఏకంగా 3000 కోట్లకి పైగా గ్రాస్ తో మొదలు కానుంది అని చెప్పాలి. ఇక అంతా కుదిరి టాక్ గాని పడితే మాత్రం లాంగ్ రన్ కి ఆకాశమే హద్దు. గత 2 సినిమాలు కూడా 2 బిలియన్ కి పైగానే వసూళ్లు రాబట్టాయి. ఇక ఈ సినిమాకి ఏ స్థాయిలో వసూళ్లు వస్తాయో అనేది వేచి చూడాల్సిందే. మరి ఇండియాలో అయితే రేపు డిసెంబర్ 19 నుంచి పాన్ ఇండియా లెవెల్లో గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది ఈ సినిమా.

# 'ఛావా' టార్చర్ సీన్..



బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ రష్మిక జంటగా నటించిన చిత్రం 'ఛావా' భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమాలో క్లైమాక్స్ హైలైట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా ఆ సన్నివేశం గురించి విక్కీ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఆ సీన్ షూట్ చేస్తున్నప్పుడు తాను గాయపడినట్లు తెలిపారు. శంభాజీ మహారాజ్‌ను బంధించి చిత్రహింసలు పెట్టే సన్నివేశం సినిమాలో ఎంతో కీలకంగా ఉంటుంది. ఈ టార్చర్ సీన్ గురించి విక్కీ పంచుకున్నారు."ఆ సన్నివేశాల షూటింగ్ ప్రారంభించిన తర్వాత మూడో రోజు నేను గాయపడ్డాను. దీంతో నెలన్నర విరామం తీసుకోవాల్సి వచ్చింది. ఆ సీన్ కోసం వేసిన సెట్‌ను కూడా తీసేశాం. 2 నెలల తర్వాత మళ్లీ సెట్ వేశాం. 12 రోజుల పాటు దాన్ని రూపొందించాం. అలాంటి సన్నివేశాలు తెరకెక్కించడం అనుకున్నంత సులభం కాదు. ప్రతిఒక్కరూ వందశాతం కష్టపడ్డారు. శంభాజీ మహరాజ్ గురించి ప్రపంచానికి చెప్పాలని అంత శ్రమపడి దాన్ని రూపొందించాం" అని విక్కీ చెప్పారు.ఇక ఇదే ఇంటర్వ్యూలో పాల్గొన్న రుక్మిణి వసంత్ తాను ఇటీవల నటించిన 'కాంతార చాప్టర్ 1' గురించి మాట్లాడారు. కెరీర్ ప్రారంభంలోనే అంత గొప్ప పాత్ర పోషించే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. "కాంతారలో నా పాత్ర ప్రమాదకరమైన ప్రయోగం. నన్ను విలన్‌గా అంగీకరించారు కాబట్టి సరిపోయింది. లేదంటే ఎంతోమంది ట్రోల్ చేసేవారు. అవి నా కెరీర్‌పై ప్రభావం చూపేవి. నేను అందులో విలన్‌గా కనిపిస్తానని ఎవరూ ఊహించలేదు. ఆ సినిమా విడుదలై ఆదరణ దక్కేవరకూ ఎంతో భయపడ్డాను" అని రుక్మిణి వసంత్ తెలిపారు.

# పాత రోజులు వచ్చేస్తున్నాయ్..



సినిమా ఇండస్ట్రీలో ఒకప్పుడు వరుస సినిమాలలో అవకాశాలు అందుకొని.. హీరోయిన్ గా ఒక స్టేజ్ కి ఎదిగిన తర్వాత..సడన్గా ఫ్లాప్ లు పడితే మాత్రం అవకాశాలు పూర్తిగా తగ్గిపోతాయి అనడంలో సందేహం లేదు. అయితే కొంతమంది హీరోయిన్గా అవకాశాలు రాకపోయేసరికి స్పెషల్ సాంగ్ లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఈ క్రమంలోనే ఒకప్పుడు తన అందంతో, నటనతో హీరోయిన్గా స్టార్ హీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్గా పేరు సంపాదించుకున్న తమన్నా.. ఆ తర్వాత కాలంలో అవకాశాలు తగ్గడంతో స్పెషల్ సాంగ్ లు చేస్తూ వాటికే పరిమితమైపోయింది.ఒకప్పుడు హీరోయిన్ గా తన పర్ఫామెన్స్ తో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమెకు మళ్ళీ హీరోయిన్గా అవకాశాలు రావాలని అభిమానులు కోరుకున్నారు. అయితే అది మాత్రం నెరవేరలేదు. గత కొంతకాలంగా బాలీవుడ్, టాలీవుడ్ అంటూ వరుస చిత్రాలలో స్పెషల్ సాంగ్ లకే పరిమితమైంది. దీంతో తమన్నా ఇక స్పెషల్ సాంగ్ లు తప్పా హీరోయిన్గా చేయదా అంటూ ఎంతోమంది అభిమానులు కామెంట్ చేయగా.. ఇప్పుడు మళ్ళీ పాత రోజులు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటికైనా ఈమె తలరాత మారుతుందా అంటూ కూడా కామెంట్ చేస్తూ ఉండడం గమనార్హం.అసలు విషయంలోకి వెళ్తే.. 35 సంవత్సరాల వయసున్న ఈమె ప్రస్తుతం ప్రముఖ నిర్మాత విశాల్ భరద్వాజ్ దర్శకత్వం వహించనున్న ఓ రోమియో అనే సినిమాలో నటించబోతోంది. ఇందులో ప్రముఖ స్టార్ హీరో షాహిద్ కపూర్ నటిస్తున్నారు. నిజానికి ఈ ఇద్దరి కాంబినేషన్ లో ఇదివరకే కమీనే, హైదర్, సంగం వంటి చిత్రాలు వచ్చాయి. పైగా ఇవి విమర్శకుల ప్రశంసలు కూడా అందుకున్నాయి. అలాంటి వీరిద్దరి కాంబినేషన్లో ఇప్పుడు సినిమా వస్తోంది.అందులో తమన్నా లీడ్ రోల్ పోషిస్తుందంటూ వార్తలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే ఈ సినిమాలో షాహిద్ కపూర్, నానా పటేకర్, దిశా పటాని, తృప్తి డిమ్రి, అవినాష్ తివారీ వంటి స్టార్ లు నటిస్తూ ఉండగా.. ఇప్పుడు ఈ జాబితాలోకి తమన్నా కూడా వచ్చి చేరింది. మొత్తానికి అయితే గత కొన్ని రోజులుగా స్పెషల్ సాంగ్ లతో ప్రేక్షకులను అలరించిన ఈమె.. ఇప్పుడు మళ్లీ హీరోయిన్గా అవతారం ఎత్తబోతోంది. కనీసం ఈ సినిమాతో నైనా ఈమె ఫేట్ మారుతుందేమో చూడాలి. ఒకవేళ ఈ సినిమా గనుక సూపర్ హిట్ అయ్యిందంటే మాత్రం మళ్లీ తమన్నాకు పాత రోజులు వచ్చినట్లే అంటూ కూడా నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.

# ఆ సీక్వెల్ ఇక లేనట్టేనా..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీ డైరెక్షన్‌లో ఓ క్రేజీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాలో బన్నీ పాత్రకు సంబంధించి పలు ఇంట్రెస్టింగ్ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇక ఈ సినిమాలో అల్లు అర్జున్ మునుపెన్నడూ కనిపించని పాత్రలో కనిపిస్తాడని మేకర్స్ చెబుతున్నారు.అయితే, బన్నీ కెరీర్‌లో మాస్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'సరైనోడు' చిత్ర సీక్వెల్ గురించి ఎప్పటినుండో వార్తలు వస్తున్నాయి. గీతా ఆర్ట్స్ బ్యానర్ ఈ సీక్వెల్‌ను ఎలాగైనా తీసుకురావాలని ప్రయత్నిస్తోందట. కానీ, బోయపాటి ఫామ్ చూసి ఇప్పుడు ఈ ఆలోచన విరమించినట్లు తెలుస్తోంది. నందమూరి బాలకృష్ణతో కలిసి బోయపాటి 'అఖండ – 2' చిత్రాన్ని రూపొందించినా, అది అనుకున్న స్థాయిలో ప్రభావం చూపించలేదు .దీంతో బోయపాటి శ్రీనుతో సీక్వెల్ సినిమా చేయాలని భావించిన అల్లు అర్జున్ కూడా దీనిని విరమించినట్లు తెలుస్తోంది. ఇక బన్నీ-బోయపాటి కాంబోలో సినిమా ఇప్పట్లో ప్రారంభం అయ్యే అవకాశాలు ఏమాత్రం కనిపించం లేదు.



# బెల్లంపల్లి కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గపోరు

- సర్పంచ్ కార్యకర్తల సమావేశంలో తోపులాట
- ఎమ్మెల్యే వినోద్ తీరుపై అసమ్మతి సెగలు
- ఎమ్మెల్యే పీఏపై పార్టీ నాయకుల ఆగ్రహం
- నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో రగడ
- వాట్సాప్ గ్రూపులో వీడియో వైరల్

**బెల్లంపల్లి, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తీరుపై మరోసారి అసమ్మతి భగ్గుమన్నది. ఎమ్మెల్యే ప్రధాన అనుచర గణంపై పేరుకుపోయిన అసంతృప్తి ఒక్కసారిగా బద్దలైంది. గురువారం బెల్లంపల్లి క్యాంపు కార్యాలయంలో ఆవరణలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ సర్పంచులకు సన్మానం చేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో ఈ సన్మానం జరిగింది. ఇక్కడ వరకు బాగానే ఉంది. తాండూరు మండలంలో ఎన్నికల సందర్భంలో తలెత్తిన గ్రూపు విబేధాలు సమావేశంలో భగ్గుమన్నాయి. ఆధిపత్య గొడవలు సమావేశాన్ని రసాభస చేశాయి. రెండు వర్గాల మధ్య తోపులాట జరిగి వేదికపై గందరగోళం నెలకొంది. సమావేశ వేదికపై రెండు వర్గాలు తోపులాటకు దిగడంతో ఎమ్మెల్యే గడ్డం వినోద్, డీసీసీ అధ్యక్షుడు రఘునాథ రెడ్డి ఒక్కసారిగా విస్మయానికి గురయ్యారు. రెండు వర్గాలను సముదాయించడానికి అక్కడ నాయకులు, కార్యకర్తలు నానా తంటాలు పడ్డారు. అందరి చొరవతో గొడవ సద్దు మనిగిపోయింది. రెండు వర్గాలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ జోక్యం చేసుకొని మందలించారు. గొడవలను సహించని హెచ్చరించారు. అభివృద్ధిలో పోటీపడాలి కానీ ఇలా గొడవలకు దిగితే ఊరుకోనన్నారు. గ్రూపుల ఆధిపత్యానికి సమావేశం వేదికగా మారింది. తాండూరు గ్రూపుల గొడవ సద్దుమణిగి పోయిన నేపథ్యంలో సమావేశం ముగిసిన కొద్ది క్షణంలోనే కొందరు లీడర్లు ఎమ్మెల్యే పీఏ పై తిరుగు బావుటను ఎగరవేశారు. ఈ సంఘటన క్యాంపు కార్యాలయంలో చోటుచేసుకున్నది. ఆ సమయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ సర్పంచుల సన్మాన వేదిక బడా ఉన్నారు. భీమిని, కన్నెపల్లి నేన్నెల, వేమనపల్లి మండలాలకు చెందిన సీనియర్ లీడర్లు కొందరు ఎమ్మెల్యే పీఏపై తిట్ల దండకంతో విరుచుకుపడ్డారు. క్యాంపు ఆఫీస్‌లో బిగ్గరగా అరుపులు, కేకలు వినిపించడంతో బయట ఉన్న కాంగ్రెస్ శ్రేణులు ఒక్కసారిగా ఉలిక్కిపడినంత పని అయింది. ఏమి జరుగుతున్నదో బయట ఉన్న కార్యకర్తలు క్యాంపు కార్యాలయంలోకి పరిగెత్తుకు వెళ్లారు. అక్కడ ఎమ్మెల్యే పీఏ పై తీవ్రస్థాయిలో భీమిని, కన్నెపల్లి వేమనపల్లి మండలాల లీడర్లు గొడవకు దిగారు. కాంగ్రెస్లో మొదటి నుంచి కనిపిస్తున్న అసమ్మతికి కారణమైన సీనియర్లకు ప్రాధాన్య లేకపోవడమే ఈ గొడవకు కారణంగా తెలుస్తోంది. ఎమ్మెల్యే పీఏ వ్యవహారం మళ్ళీ తెరపైకి వచ్చింది. పీఏల కనుసన్నల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ పనితీరు పై కాంగ్రెస్‌లో నెలకొన్న అసంతృప్తి మరోసారి గుప్పుమన్నది. ఎమ్మెల్యే ప్రధాన అనుచరులుగా వ్యవహరిస్తున్న నాయకులే ఇలా గొడవకు దిగడం కలకలం రేపింది. పీఏ పనితీరుపై అసంతృప్తులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ పైకి ముసిరాయి. రోజు రోజుకూ అవికాస్త శృతిమించిపోయాయి. దాని ఫలితమే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ గొడవకు ఆజ్యం అపోశాయన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీనికంతకూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ పార్టీ యంత్రాంగంపై పట్టుకోల్పోవటం, కొందరికే ప్రాధాన్యత ఇవ్వడం వంటి పక్షపాత ధోరణి, ఒంటెత్తు పోకడలు గ్రూపులకు ప్రధాన కారణ మన్నా అభిప్రాయాలు మెజారిటీ శ్రేణుల్లో ఉన్నాయి. "ఆయినా వారికి అకుల్లో కాని వారికి కంచంలో" అన్నతీరున ఎమ్మెల్యే మొదటి నుంచి కాంగ్రెసులో తన మార్క్‌గా కొనసాగుతున్నారు. కాంగ్రెసులో సర్వ అసంతృప్తి, అసమ్మతి కి ప్రధాన బాధ్యత ఎమ్మెల్యేనే కనిపిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. పార్టీలో కార్యకర్తలు మధ్య విబేధాలు తలెత్తితే పరిష్కరించాలి కానీ ఎమ్మెల్యే అన్నిటికి కారణం అయితే పార్టీ మనుగడ ఎలా సాగిస్తుందని సీనియర్ నాయకులు, శ్రేణులు వాపోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు బ్రహ్మం రథం పట్టారు. ఈ ఘట్టం ముగిసింది. మునిసిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ముందున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల మూడ్ కాంగ్రెస్ కు పూర్తిగా అనుకూలంగా ఉందని తరువాయి ఎన్నికలకు వెళ్ళే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇలాంటి సందర్భంలో బెల్లంపల్లి కాంగ్రెస్‌లో గ్రూపులు పొడచూపడం భవిష్యత్తు ఎన్నికలపై వాటి ప్రభావం కచ్చితంగా చూపుతుందని రానున్న ఎన్నికల్లో పోటీ చేయనున్న ఆశావహులు ఆందోళన పడుతున్నారు. బెల్లంపల్లి క్యాంపు కార్యాలయంలో తలెత్తిన అసమ్మతి గొడవ వాట్సాప్ గ్రూపులో వైరల్ అవుతున్నది. స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సర్పంచుల సన్మానం కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి మొదటిసారిగా పాల్గొన్న సమావేశంలో బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లో రాజుకున్న గ్రూపులు బయటపడటం ఆయనకూ గొడవలు, అసమ్మతి సెగలు స్వాగతం పలికాయని పరిశీలకులు భావిస్తున్నారు.



### కన్నుల పండుగగా

## అయ్యప్ప స్వామి పడిపూజ

**ప్రత్యేక పూజలు చేసిన కోవ లక్ష్మీ దంపతులు**

**ఆసిఫాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, సోనేరావు, కుమారుడు సాయినాథ్ దంపతులు నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితులు చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ సందరరేగా గణపతి, సుబ్రహ్మణ్యస్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మణికంఠుడికి అభిషేకం నిర్వహించి మెట్ల పూజ చేపట్టారు. ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ దంపతులు, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాధవేని మల్లేష్, రాజంపేట సర్పంచ్ బుర్సా పోచయ్య పాటు అయ్యప్ప స్వాములు, భక్తులు, కోవలక్ష్మి అభిమానులు హాజరయ్యారు.

# ఏసీబీ వలలో పీహెచ్‌సీ సీనియర్ అసిస్టెంట్





- ఉద్యోగుల నుంచే వసూళ్లు!
- బాసర పీహెచ్‌సీ సీనియర్ అసిస్టెంట్‌ను అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు
- ఫోన్ పేలో రూ.9 వేలు తీసుకుంటున్నట్టు నిర్ధారణ


**ముథోల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యూడీసీ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న భీమన్న.. కింది స్థాయి ఉద్యోగుల నుంచి వసూళ్లకు పాల్పడినట్టు నిర్ధారణ కావడంతో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. బాసర పీహెచ్‌సీతో పాటు తానూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్ యూడీసీగా ఇన్చార్జ్ బాధ్యతలను భీమన్న నిర్వహిస్తున్నాడు. ఆయా కేంద్రాల్లో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందికి సంబంధించిన జీపీఎఫ్ ఎఫ్‌టిఏ సరెండర్ లీవ్ బిల్లుల విషయంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులు వచ్చాయి. ఇటీవల ఉద్యోగి తనకు రావలసిన బిల్లుల కోసం యూడీసీని సంప్రదించగా అతను రూ.9 వేలకు బేరం కుదుర్చుకొని ఫోన్‌పేలో డబ్బులు చెల్లించిన తర్వా తనే బిల్లులు మంజూరు చేశారని బాధితులు ఏసీబీకి ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం రాత్రి బైంసా పట్టణంలో భీమన్న ఇంటిలోకి వెళ్లిన ఏసీబీ అధికారులు.. బాధితుడు ఫోన్ పేలో చెల్లించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో రికా ర్డులను పరిశీలించి అనంతరం భీమన్నను అదుపులో తీసుకున్నారు. బాసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి, అక్కడ ఉన్న రికార్డులు, లావాదేవీల వివరాలను సేకరించారు. అక్రమాలకు పాల్పడ్డట్టు నిర్ధారించి, అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో ప్రవేశ పెట్టినట్టు ఏసీబీ అదిలాబాద్ డీఎస్పీ మధు తెలిపారు.

## సర్పంచులకు సన్మానం

**ముథోల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

సర్పంచ్ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో ఎన్నికైన వారు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలని ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలో సర్పంచ్‌గా ఎన్నికైన కాంగ్రెస్ మద్దతుదారులు విఠల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులను సన్మానించారు. ప్రజల కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయవద్దు

**నూతన సర్పంచ్‌లకు ఎమ్మెల్యే అనిల్ యాదవ్ సూచన**

**ఎమ్మెల్యే సమక్షంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరిక**

**తలమడుగు, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధి కోసం పాటు పడాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బోథ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా ఎక్కువ శాతం గెలుపొందడం జరిగిందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకున్న వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. ఇటీవల వివిధ గ్రామాల్లో గెలుపొందిన సర్పంచులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, అభినందించారు. అదే విధంగా తలమడుగు మండలంలోని అర్లికే, సకినాపూర్ మాజీ సర్పంచ్ మెస్రం పునాజీ, గ్రామ పటేల్ రాజు పటేల్ తో పాటు యువకులు గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పునాజీ మాట్లాడుతూ స్థానిక




కాంగ్రెస్ నాయకులపై నమ్మకం లేక, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌పై విశ్వాసంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, నిమ్మల గజానాన్,బొజ్జ ప్రవీణ్, నర్సింగ్, సతీష్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, భూమారెడ్డి,అశోక్ రెడ్డి, పురుషోత్తం ఉన్నారు.

## కొత్త సర్పంచులకు సన్మానం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచులు గెలుపొందడంతో వారిని గురువారం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ తన నివాసంలో గెలుపొందిన బూరుగూడ సర్పంచ్ మేకర్తి సంగీత లక్ష్మణ్, చిర్రకుంట సర్పంచ్ పార్వతి, కోసార సర్పంచ్ గీతాంజలి, మానిక్ గూడ సర్పంచ్ రాము,వార్డు సభ్యులను పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనగా గెలుపొందిన సర్పంచులు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా యూత్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, నాయకులు మేకర్తి ప్రశాంత్, సురేష్, కరణ్ పాల్గొన్నారు.



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగియడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఫలితాలపై పోస్టుమార్టం మొదలు పెట్టారు. మెజార్టీ గ్రామాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు సర్పంచులుగా విజయం సాధించారు. దీంతో ఎమ్మెల్యేలు విజేతలకు సన్మానాలు చేస్తూ పార్టీ పటిష్టానికి దిశానిర్దేశం చేస్తున్నారు. పలు చోట్ల స్వంత్రులు, కాంగ్రెస్ రెబల్స్ గెలవడంతో వారిని సైతం పార్టీలోకి ఆహ్వానిస్తూ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని, గ్రామాభివృద్ధికి సహకరిస్తామని ఎమ్మెల్యేలు హామీ ఇస్తున్నారు. నియోజకవర్గంలో పట్టు నిలుపుకునేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాటుపడుతున్నారు. మరోవైపు కాంగ్రెస్‌కు ధీటు బీఆర్ఎస్ మద్దతుదారులు సైతం సర్పంచులుగా గెలవడంతో ఆ పార్టీ నేతలు వారిని చేజారకుండా చూస్తున్నారు. వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఓడిన చోట ఇరుపార్టీలు సమీక్షలు నిర్వహిస్తున్నారు. మొత్తంగా పార్టీ బలోపేతంపైనే నేతలు దృష్టిసారించారు. తాము మద్దతు ఇచ్చిన సర్పంచులు గెలవడంతో వారికి సన్మానాలు చేస్తూ నూతన సర్పంచులకు దిశానిర్దేశం చేస్తున్నారు.




# ఎన్నికల ఫలితాలపై పోస్టుమార్టం..!




- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్ల విభిన్న తీర్పు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల సమీక్షలు
- ఆశించిన ఫలితాలు రాని నియోజకవర్గాల్లో పట్టు కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేల దృష్టి
- మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అనుకూల ఫలితాలు
- పట్టు సాధించిన బీజేపీ పార్టీ
- స్వతంత్రులు
- పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టిన నేతలు
- ఎన్నికల ఫలితాలపై నేతల సమీక్ష

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగియడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఫలితాలపై దృష్టి పెట్టారు. తాము మద్దతు ఇచ్చిన సర్పంచులు గెలవడంతో వారికి సన్మానాలు చేస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. స్వతంత్రులను కూడా కాంగ్రెస్‌లో చేర్చుకోవడంతో పాటు అభివృద్ధికి సహకరిస్తామని హామీలు ఇస్తున్నారు. పూర్తిస్థాయిలో గ్రామాలపైదృష్టి పెడుతూ పట్టుసాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తాము మద్దతు ఇచ్చి ఓడిపోయిన గ్రామాలపై కూడా దృష్టి పెడుతున్నారు. తాము మద్దతు ఇచ్చిన అభ్యర్థులు కాంగ్రెస్‌కు గట్టిపోటీ ఇచ్చి గ్రామాల్లో గెలవడంతో బీఆర్ఎస్ నేతలు దృష్టి పెట్టారు. గెలిచిన వారిని కాపాడుకోవడంతో పాటు మరింత పట్టు పెంచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

**పార్టీ బలోపేతానికి నేతల చర్యలు..**

ఉమ్మడి జిల్లాలో మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు బలపర్చిన అభ్యర్థులు మెజార్టీ గ్రామాల్లో సర్పంచులుగా ఎన్నికయ్యారు. కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. వీటన్నిటిపైన ఎమ్మెల్యేలు నియోజకవర్గాల వారిగా సమీక్షిస్తున్నారు. ఎక్కడెక్కడ ఓటమి పాలయ్యారో వాటిపై కారణాలు తెలుసుకుంటున్నారు. కాంగ్రెస్ నేతలు సహకరించినా ఓటమిపాలు కావడంపై చర్చించడంతో పాటు ఆయా గ్రామాల్లో మరింత బలోపేతంపై దృష్టి పెట్టారు. సర్పంచులుగా పార్టీ మద్దతుతో గెలిచిన వారిని తమ క్యాంపు కార్యాలయాలకు ఆహ్వానిస్తూ సన్మానాలు చేస్తున్నారు. పనిలో పనిగా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి సర్పంచులుగా గెలిచిన వారిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నారు. పార్టీలో చేరితే గ్రామానికి తగినన్ని నిధులు వచ్చే విధంగా చూడటంతో పాటు పలు కార్యక్రమాలకు నిధులు ఇస్తామని హామీలు ఇస్తూ పార్టీలో చేర్చుకుంటున్నారు. వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు సాధించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గట్టిపోటీ ఇవ్వడంతో అప్రమత్తమైన ఎమ్మెల్యేలు నష్టనివారణ చర్యలు చేపట్టడంతో పాటు మరింత పట్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

**ఫలితాలపై బీఆర్ఎస్ నేతల సమీక్ష..**

వచ్చే ఎన్నికలపై ఫోకస్ పెట్టిన బీఆర్ఎస్ నేతలు కూడా ఈ ఎన్నికల ఫలితాలపై సమీక్షించుకుంటున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కొంత మేర సహకరించినా, శ్రేణులన్నీ పూర్తిస్థాయిలో పనిచేయకున్నా కీలక స్థానాలు గెలుచుకోవడంతో పార్టీ నేతలు అప్రమత్తం అయ్యారు. గ్రామ స్థాయి నుంచి కార్యక్రమాలపై దృష్టి పెట్టడంతో పాటు వచ్చే ఎన్నికలకు సమాయత్తం అవుతున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు పార్టీ నుంచి తరలిపోకుండా చూసుకోవడంతో పాటు బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు రెండు పార్టీల నేతలకు ఊపిరిపోయడంతో మరింత బలోపేతంపై దృష్టి పెట్టారు.

**బోణీ కొట్టిన బీజేపీ మద్దతుదారులు..**

ఇక బీజేపీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పంచాయతీ ఎన్నికల్లో పలు సర్పంచ్ స్థానాలను సాధించడం ద్వారా బోణీ కొట్టింది. మొదటి విడుత ఎన్నికల్లో ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఐదారుగురు విజయం సాధించడంతో బీజేపీ ముఖ్య నేతలు ఆనందోత్సాహాల్లో తేలియాడుతున్నారు. ఈ ఎన్నికల్లో సాధించిన విజయమే రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లకు రెఫరెండం అనే వ్యాఖ్యలు ఆ పార్టీ నాయకుల ద్వారా వినిపిస్తున్నాయి. రెండు, మూడు విడతల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు అనూహ్యరీతిలో విజయం సాధించారు. దీంతో ఆ పార్టీ నేతల్లో జోష్ కనిపిస్తోంది. ఓటమిపాలైన గ్రామాల్లో పార్టీ బలోపేతానికి సమావేశం ఏర్పాటు చేసుకుని ఓటమికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

**ఖర్చుకు వెనకాడని అభ్యర్థులు...**

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సారి సర్పంచ్ ఎన్నికల్లో డబ్బు ప్రవాహం కొనసాగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు విపరీతంగా ఖర్చు చేశారు. ఆయా గ్రామాల్లో తమ కుటుంబ సభ్యులను సర్పంచ్‌గా గెలిపించుకునేందుకు రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చు చేసేం దుకైనా వెనుకాడలేదు. కొన్ని చోట్లా అంతకు మించి కూడా ఖర్చు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. మంచిర్యాల జిల్లా భీమారం మండలంలోని ఓ పంచాయతీలో గెలుపొందిన అభ్యర్థి తరుపున కుటుంబ సభ్యులు ఏకంగా రూ.కోటి వరకు ఖర్చు చేసినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. సర్పంచ్ పదవిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పలువురు అభ్యర్థుల తరుపున పెద్ద మొత్తంలో ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.

---

# జనవరిలోనే మున్సిపల్ ఎన్నికలు..!

**ఆదిలాబాద్,**
**డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల పోరు ముగిసింది. మూడు విడతల్లో ఎన్నికల ప్రక్రియ బుధవారంతో ముగిసింది, అయితే, పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మూడు విడతల్లోనూ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులుగా పోటీ చేసిన సర్పంచ్‌లు అత్యధిక స్థానాల్లో విజయం సాధించారు. అయితే, ఇదే ఊపులో జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికలనుసైతం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్ని కల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మండల పరిషత్ ఎంపీటీసీ, జిల్లా పరిషత్ జడ్పీటీసీ, ఎన్నికలను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వ భావిస్తుంది. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వా నికి చెప్పిందని సమాచారం. దీంతో ఈ నెలాఖరులో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని సమాచా రం. మరోవైపు.. తొలుత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందట. అన్నీ అనుకూలిస్తే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కంటే ముందే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వంలోని ముఖ్యులు పేర్కొంటున్నట్లు సమాచారం. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని పల్లె ప్రజలు అధికార పార్టీ వైపే ఉన్నారని నిరూపించింది. ఇదే వేడిలో మున్సిపల్ ఎన్నికలను నిర్వహించి పట్టణ ప్రాంత ప్రజలుసైతం కాంగ్రెస్ ప్రభుత్వం వైపే ఉన్నారని స్పష్టం చేయాలని కాంగ్రెస్ పెద్దల ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. అన్నీ కుదిరితే జనవరిలోనే మున్సిపల్ ఎన్నికలు




నిర్వహించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, పార్టీ పరంగా జరిగే మున్సిపల్ ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వాస్తవానికి పంచాయతీ ఎన్నికల్లోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలు గా ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఇందుకోసం ప్రత్యేకంగా జీవో 9 జారీ చేసింది. అయితే, మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించరాదని, పాత రిజర్వే షన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహించుకో వచ్చునని, కోర్టులు స్పష్టం చేశాయి. దీంతో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను నిలిపివేశాయి. మరోవైపు.. పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పని పరిస్థితుల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్లింది. అయితే, మున్సి పల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# సత్తా చాటిన హస్తం పార్టీ మద్దతు దారులు

- సింహ భాగం సర్పంచ్ స్థానాలు కైవసం
- 2వ స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్ అభ్యర్థులు
- తృతీయ స్థానంలో నిలిచిన స్వతంత్రులు
- బోణీ కొట్టిన బీజేపీ మద్దతుదారులు

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయ ఢంకా మోగించారు. మొదటి రెండు విడుతల్లో సత్తా చాటిన హస్తం పార్టీ అభ్యర్థులు మూడో విడుత లోనూ అదే ఉత్సాహం కనబరిచారు. జిల్లాలో మొత్తం 306 పచాయతీలు ఉండగా, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా మూడు విడుతల్లో ఎన్నికలు నిర్వహించారు. మొదటి విడుత పంచాయతీ ఎన్నికలు ఈ నెల 11వ తేదీన నిర్వహించగా, రెండో విడుత 14వ తేదీన, మూ డో విడుత 17వ తేదీన నిర్వహించారు. మొదటి విడత ఎన్నికల్లో భాగంగా మంచిర్యాల నియోజకవర్గం పరిధిలోని హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాలతో పాటు నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజక వర్గం పరిధిలోని మంచిర్యాల జిల్లా జన్నారం మండలాన్ని ఎంపిక చేయగా, మొత్తం 90 సర్పంచ్ స్థానాలను అధికారులు గుర్తించారు. అలాగే రెండో విడుతలో బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలోని తాండూరు, బెల్లంపల్లి, నెన్నెల, భీమిని, వేమనపల్లి, కన్నెపల్లి, కాసిపేట మండలాల్లో మొత్తం 114 స్థానాలను గుర్తించారు. అలాగే మూడో విడతలో భాగంగా చెన్నూరు నియోజకవర్గం పరిధిలోని కోటపల్లి, చెన్నూరు, భీమారం, జైపూర్, మందమర్రి మండలాల్లోని 102 పంచాయతీలను గుర్తించారు. మూడు విడతల్లోని మొత్తం స్థానాల్లో వివిధ కారణాల చేత నాలుగు పంచాయతీల్లో ఎన్నికలు జరుగ లేదు. ఇందులో దండేపల్లి మండలంలోని గూడెం, నెల్కి వెంకటాపూర్, వందురుగూడతోపాటు వేమనపల్లి మండలంలోని రాజారం పంచాయతీలు ఉన్నాయి. మిగిలిన 302 పంచాయతీల్లో హస్తం పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు తమ సత్తాచాటారు. ఏకంగా 62 శాతం మెజారిటీ సాధించడం ద్వారా పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేశారు. పంచాయతీ ఎన్నికల విజయం తో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫుల్ జోష్‌లో ఉన్నారు.

**186 స్థానాలు కైవసం...**

మూడు విడుతల పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు సింహ భాగం స్థానా లను కైవసం చేసుకోవడం ద్వారా తమ సత్తాను చా టారు. మూడు విడతల్లో మొత్తం 186 స్థానాలను కైవ సం చేసుకొని విజయ ఢంకా మోగించారు. మొదటి వి డతలో నాలుగు మండలాల్లోని 87 స్థానాల్లో 53 సీట్ల ను కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా, రెండో విడుతలో ఏడు మండలాల్లోని 113 స్థానాల్లో 81 సీట్లు, మూడో విడుతలో ఐదు మండలాల్లోని 102 స్థానాలకు గాను 52 సీట్లను సొంతం చేసుకొని విజయ దుందుభి మోగించారు.

**ద్వితీయ స్థానానికే పరిమితమై బీఆర్ఎస్ అభ్యర్థులు....**

జిల్లాలో జరిగిన మూడు విడుతల పంచాయతీ ఎ న్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ద్వితీయ స్థానానికే పరిమితం అయ్యారు. మొత్తం 302 సర్పంచ్ స్థానాలకు గాను కేవలం 57 స్థానాల్లో విజయం సాధించి తమ ఉనికిని కాపాడుకున్నారు. మొదటి విడతలో 87 స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు 16 సీట్లు సాధించగా, రెండో విడత లోని 113 స్థానాల్లో 25 సీట్లు, మూడో విడతలోని 102 స్థానాలకు గాను 16 సీట్లు సాధించారు. ఇక బీజేపీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పంచాయతీ ఎన్నికల్లో పలు సర్పంచ్ స్థానాలను సాదించడం ద్వారా బోణీకొట్టింది. మొదటి విడుత ఎన్నికల్లో ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఐదారుగురు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో సాధించిన విజయమే రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లకు రెఫరెండం అనే వ్యాఖ్యలు ఆ పార్టీ నాయకుల ద్వారా వినిపిస్తున్నాయి.

### ట్రిపుల్ ఐటీ అసిస్టెంట్
## ప్రొఫెసర్‌కు డాక్టరేట్

**ముథోల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఆర్జీయూకేటీ ఆంగ్ల విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న శంకర్ డాక్టరేట్ పొందారు. తెలంగాణ విశ్వవిద్యలయం ప్రొఫెసర్ మనోజ పర్యవేక్షణలో ఎక్రిటికల్ స్టడీ ఆన్ మేజర్ థీంస్ అండ్ ఇష్యూస్ ఇన్‌ద సెలెక్టెడ్ నావెల్స్ ఆఫ్ చేతన్ భగత్ అనే అంశం మీద పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. డాక్టరేట్ పొందిన శంకరన్‌ను ఇంచార్జీ వీసీ గోవర్ధన్, ప్రొఫెసర్ మురళీదర్శన్, డీన్ విఠల్ అభినందించారు.

## రైతుకు తప్పిన ముప్పు

**సోన్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో ఓ రైతు త్రుటిలో అగ్నిప్రమాదం నుంచి బయటపడ్డాడు. న్యూ వెల్మల్‌కు చెందిన జక్క సాయన్న గురువారం ఉదయం పొలంలో వరి కొయ్యలకు నిప్పు పెట్టాడు. మంటలు పెద్ద ఎత్తున లేచి రైతును చుట్టుముట్టాయి. దీంతో బాధితుడు కేకలు వేశారు. అప్రమత్తమైన సమీపంలోని రైతులు సాయన్నను కాపాడారు. అప్పటికే సాయన్న శరీర భాగాలు కాలిపోయాయి.

## ముగ్గురిపై కేసు నమోదు

**నెన్నెల, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చిత్తాపూర్ గ్రామానికి చెందిన నాంపల్లి రాజన్న, ఓరం శంకరయ్య, ఓరం రాంచరణ్‌పై బుధవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. నాంపల్లి రాజం, ఓరం శంకరయ్య కొడుకు రాంచరణ్‌ను మీ నాన్న సర్పంచ్ ఓడిపోయాడు కదా మంచి పని అయిందని తిట్టడంతో, రాంచరణ్ తన తండ్రి శంకరయ్యకు ఫోన్ చేశాడు. శంకరయ్య అక్కడికి వచ్చాక అతడిని కూడా తిడుతూ నాంపల్లి రాజం తంసప్ బాటిల్‌ను విసిరాడు. దీంతో శంకరయ్య కాలికి గాయమైంది. నాంపల్లి రాజంను కొట్టి చంపుతానని బెదిరించారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**చెన్నూర్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**



మండలంలోని నారాయణపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి అనుబంధ గ్రామమైన రాయిపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గండు జగదీశ్, అదే గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటేశ్ బీఆర్ఎస్ నుంచి పోటీ చేశారు. నారాయణపూర్‌కు చెందిన రాదండి చిన్న సమ్మయ్య వెంకటేష్‌కు మద్దతుగా ప్రచారం చేశాడు. కానీ బుధవారం జరిగిన ఎన్నికల్లో వీళ్లిద్దరూ కాకుండా మూడో వ్యక్తి గెలుపొందడంతో తన ఓటమికి చిన్న సమ్మయ్య కారణమని కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి జగదీశ్, అతడి కుటుంబ సభ్యులు చిన్న సమ్మయ్య ఇంటికి వెళ్లి బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో మనస్థాపానికి గురైన సమ్మయ్య గురువారం పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే సమ్మయ్యను చెన్నూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనలతో మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమ్మయ్యను చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పరామర్శించారు.

### జంతుగణనకు సన్నద్ధమవుతున్న
## అటవీ అధికారులు



**జన్నారం, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

ప్రతీ నాలుగు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే శాఖాహార, మాంసహార జంతువుల గణనకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ఈ క్రమంలో బీట్ల వారీగా ట్రాన్సెక్ట్ లైన్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. జన్నారం అటవీ డివిజన్ లోని 40బీట్లలో శాఖాహార జంతువుల కోసం ఏర్పాటు చేసుకొని ట్రాన్సెక్ట్ లైన్‌ను బీట్ అధికారులు సిద్ధం చేసుకున్నారు. ట్రాన్సెక్ట్ లైన్లను ఎఫ్‌డీవో రామ్మోహన్, రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ గురువారం పరిశీలించారు. శాఖాహార, మాంసహార జంతుగణన కోసం ముందుగా రేఖలు ఏర్పాటు చేసుకొని, వాటి లోనే గణన చేపడుతారని తెలిపారు. జనవరి మాసంలో జంతుగణన ప్రారంభించే అవకాశాలున్నందున ముందస్తుగా ఈ పనులు చేపడుతూ సిబ్బందిని సిద్ధం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జన్నారం డివిజన్‌లో మూడు అటవీ రేంజ్‌లలో 21 అటవీ సెక్షన్, 40 బీట్లు ఉండగా, అందరు సిబ్బంది గణనలో పాల్గొంటారని, వీరికి ఇప్పటికే శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. వాలంటీర్ల సహాయం కూడా అవసరం ఉన్నందున ఆసక్తి గల వారిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.



### కుభీర్ మండలంలో
### గెలుపొందిన
## సర్పంచ్ అభ్యర్థుల వీరే

**కుభీర్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

కుభీర్ మండలంలోని 42 గ్రామ పంచాయతీ లు ఉండగా ఇందులో 3గ్రామ పంచాయతీ లు జంగావ్ నవనీత, పల్సి తండా ఆడే అర్జున్, బ్రమేశ్వర్ రాథోడ్ రేఖ ఎకగ్రీవమైంది. కాగా మిగితా 39గ్రామ పంచాయతీలో సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు బుధువారం జరగాయి. అయితే మండలంలో మొత్తం 39గ్రామ పంచాయతిలో గెలుపొందిన సర్పంచులు వీరే కుభీర్ సర్పంచుగా కందురు సాయినాథ్ ఫార్డి (బి) సర్పంచుగా మడి ప్రవీణ్ ఫార్డి (కె) సర్పంచ్‌గా గంగామణి సత్యనారాయణ విరేగాం సర్పంచ్‌గా రాథోడ్ సురేష్ మార్లగొండ సర్పంచ్ దేవుక బాయి, రంగ శివిని సర్పంచ్‌గా మెట్టు లక్ష్మి శివిని తండా సర్పంచ్‌గా రాథోడ్ దేవుక బాయి, చాత సర్పంచ్‌గా జాజుల దేవేందర్ రామనాయక్ సర్పంచ్ వందన బాయి అంతర్ని సర్పంచ్ గా జాదవు వందన బెల్గం సర్పంచ్ గా గోవర్ధన్ బెల్గం తండా గోకుల్ చోండి సూర్య బాన్ క్రాంతి దావజీ నాయక్ సర్పంచ్‌గా ప్రమీల దొడర్నా సర్పంచ్ గా సావిత్రి బాయి దార్ కుభీర్ సర్పంచ్‌గా టి మారుతీ పాఖిర్ నాయక్ సర్పంచ్‌గా చవాన్ క్రాంతి రాజ్ గోడపూర్సర్పంచ్‌గా మోర్ పల్లవి గొడసారా సర్పంచ్‌గా భోజరం పటేల్ హంపొలి సర్పంచ్ గాదత్తురం హల్ద సర్పంచ్‌గా కవిత కస్రా సర్పంచ్ గా జాదవ్ రాజు జూమాడా సర్పంచ్‌గా అగ్గు మారుతీ కిసాన్ నాయక్ సర్పంచ్ సునీత కుప్టి సర్పంచ్ గంగారం మలేగాం సర్పంచ్ లక్ష్మి బాయి మొల సర్పంచ్‌గా దుర్పత్ బాయి న్యూ సౌంలీ సర్పంచ్‌గా లక్ష్మణ్ పల్సి సర్పంచ్‌గా సత్యవ్వ నిగ్వ సర్పంచ్‌గా మెంచు రమేష్ పాంగ్ర సర్పంచ్‌గా భారతి బాయి రంజిని సర్పంచ్‌గా రంగారావు రంజిని తండా సర్పంచ్ గా కవిత బాయి సంగ్వి సర్పంచ్ గా జారీ లక్ష్మి సౌంలీ సర్పంచ్ గా చంద్ర కళ సెరపెల్లి సర్పంచ్ గా రాథోడ్ కల్పనా సెరపెల్లి ఎచ్ సర్పంచ్ గా అరేపెల్లి సతీష్ కుమార్ సోనారి సర్పంచ్‌గా నర్సింహా, సౌనసర్పంచ్‌గా నంద బాయి సర్పంచ్ అభ్యర్థులుగా ఎన్నికయ్యారు.

## రిమ్స్ నుంచి ఒకరి అదృశ్యం

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

బేల మండలంలోని సైదాపూర్‌కు చెందిన రాథోడ్ గోకుల్ అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 15న రిమ్స్‌లో చేరాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి నుంచి కనిపించకుండా పోయాడు. దీంతో కుటుంబీకులు చుట్టుపక్కలా గాలించినా ఆచూకీ లభించలేదు. ఆయన భార్య రాథోడ్ బుజ్జిబాయి గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు.

# ఎన్నికల్లో కించపరిచారని బీసీలకు సహాయ నిరాకణ



### గోడలపంపు గ్రామంలోని దళితుల తీర్మానం

**ఖానాపూర్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మండలంలోని గోడలపంపు గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా బీసీలు ఎస్సీ కాలనీ వాసులపై వివక్ష చూపారని కాలనీవాసులు ఆరోపించారు. ఎస్సీ కాలనీలో గురువారం జరిగిన గ్రామసభలో పలు అభ్యర్థనలు తిరస్కరించడం, మాదిగలను ఉపేక్షించారని వెల్లడించారు. గ్రామంలో ఎస్సీ మహిళను సర్పంచ్‌గా ఎంపిక చేసి, కాలనీకి ఉపసర్పంచ్ స్థానం కూడా కేటాయించలేదని తెలిపారు. 25 ఏళ్ల తర్వాత ఎస్సీ మహిళకు సర్పంచ్ అవకాశం రావడంతో తాము దళిత కాలనీకి రావాలా అని బీసీలు అవమానించారని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామంలో శుభకార్యాలు, అశుభ కార్యాలకు డప్పు, బ్యాండ్ కొట్టమని, రోడ్డు కూడా శుభ్రం చేయమని తీర్మానించారు. వచ్చే ఎన్నికల్లో తమను ఎవరూ ఓటు అడగొద్దని హెచ్చరించారు. తమను వేరే గ్రామంలో కలపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కాలనీ నుంచి ఎన్నికైన ముగ్గురు వార్డు సభ్యులు కట్ల పోశన్న, చిలుముల రాజ్‌కుమార్, సీహెచ్.రాజకళ రాజీనామా చేస్తారని, ఇద్దరు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు దూడ మల్లయ్య, కొత్తురి లక్ష్మి విధులకు వెళ్లరని వెల్లడించారు. సమావేశంలో పెద్దలు కొత్తూరి గంగరాజం, గాజుల భూమరాజం, కోరుట్ల ఊశన్న, దూడ శంకర్, జూల రాజేశ్వర్, సిలుముల లింగన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# చార్జ్‌షీట్‌ను వెనక్కి పంపడం బీజేపీకి చెంపపెట్టు

- ప్రతిపక్షాలని కేంద్రం అణచివేయాలని చూస్తోంది
- కేంద్ర ప్రభుత్వ తీరు నిరసిస్తూ కాంగ్రెస్ ఆందోళన
- బీజేపీ కార్యాలయం ముట్టడిలో ఉద్రిక్తత..

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా తన జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై అక్రమ కేసులతో వేధించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన ఉద్రిక్తతకు దారి తీసింది. బీజేపీ కేంద్ర ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకంగా ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో గురువారం బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించారు. బీజేపీ కార్యాలయంలోనికి చేర్చుకునేందుకు యత్నించగా కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అడ్డుకో వడంతో ఇరువురి మధ్య తోపులాట జరిగింది. చివరకు నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి, మావల పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గాంధీ కుటుంబ గౌరవాన్ని తగ్గించడం కోసం గాంధీ కుటుంబంపై నేషనల్ హెరాల్డ్ పేరుతో అక్రమ కేసులు పెట్టి గత పది సంవత్సరాలుగా వేదించే ప్రయత్నం చేస్తోందన్నారు. మోడీ ప్రభుత్వం పరిపాలించడం చేత కాక ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే ధైర్యం లేక ఈడి, సీబీఐ వంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలని అణచివేయాలని చూస్తోందని ఆరోపించారు. ఈ నేషనల్ హెరాల్డ్ కేసులో కోర్టు కేంద్ర ప్రభుత్వానికి చివాట్లు పెట్టడంతో కేంద్ర ప్రభుత్వం కుట్ర బైటపడిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపు రావు, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, డీసీసీబీ మాజీ అధ్యక్షుడు ముడుపు దామోదర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చరణ్ గౌడ్, నాయకులు గుడిపెల్లి నగేష్, అర్ఫాత్‌ఖాన్, నాగరాజు, నహీద్ పాల్గొన్నారు.

# కప్పర్ల గ్రామంలో నూతన మస్జిద్ ప్రారంభం







**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

తాంసీ మండలం కప్పర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన అద్భుతమైన మస్జీద్ నిర్మాణం పూర్తికాగా గురువారం ప్రారంభించారు. ఆదిలాబాద్ నివాసి మహ్మద్ జమీల్ తన స్వర్గస్త కుమారుడు మహ్మద్ ముదస్సిర్ ఈసాలె సవాబ్ (పుణ్యార్థం) నిమిత్తం, స్వంత ఖర్చుతో మస్జీద్‌ను పునర్నిర్మించారు. ఈ మస్జిద్‌కు "మస్జిద్-ఎ-ముదస్సిర్" అని పేరు పెట్టారు. ఈ నిర్మాణ పనులు ఆదిలాబాద్ మస్జిద్ ఖిజ్రా అధ్యక్షుడు ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో, స్థానిక మస్జిద్ అధ్యక్షుడు మహ్మద్ రఫీక్ పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తయ్యాయి. మస్జిద్ ప్రారంభోత్సవం సందర్భంగా ఘనమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన ముఫ్తీ సుహైల్ ముమ్తాజ్ ఖాసిమీ తన శుభహస్తాలతో మసీదును అధికారికంగా ప్రారంభించారు. ఈ సందరరేగా హాఫిజ్,ఖారీ సర్తాజ్ అహ్మద్ పవిత్ర ఖురాన్ పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్‌కు చెందిన ఉలమాలు, హాఫిజ్‌లు, మేధావులు, మహ్మద్ జమీల్, మహ్మద్ ఖలీల్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానిక పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, సోదర సమాజ ప్రతినిధులు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌తో పాటు వివిధ సామాజిక సంస్థల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మసీదు నిర్మాణానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులతో పాటు మహ్మద్ జమీల్, ఖలీల్ అహ్మద్‌లకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలేతో ఘనంగా సన్మానించారు. తన ప్రసంగంలో ముఫ్తీ సుహైల్ ముమ్తాజ్ ఖాసిమీ మసీదు నిర్మాణం, దాన్ని ఆబాద్‌గా ఉంచడం యొక్క ప్రాధాన్యతను విశదీకరించారు. స్వర్గస్త మహ్మద్ ముదస్సిర్ ఈసాలె సవాబ్ కోసం చేపట్టిన ఈ కార్యాన్ని మహత్తరమైన సదకా జారియా శాశ్వత పుణ్యకార్యంగా పేర్కొన్నారు. మహ్మద్ జమీల్, ఖలీల్ అహ్మద్ సేవలను ప్రశంసిస్తూ మసీదు నిర్మాణంపై హృదయపూర్వక అభినందనలు తెలియజేసి, ఈ సత్కార్యం వారి పాలిట మోక్ష సాధనకు కారణం కావాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. కార్యక్రమంలో మత పెద్దలు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ జిల్లాలో స్కూల్స్
# టైమింగ్స్‌లో మార్పులు

### ఉత్తర్వులు జారీ చేసిన ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో తీవ్ర చలి వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో పాఠశాల సమయాల్లో మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇండియన్ మెటీరియాలజికల్ డిపార్ట్‌మెంట్ నివేదిక మేరకు జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పాఠశాల సమయాలను సవరించి, ఉదయం 9.40 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు కొనసాగేలా నిర్ణయించారు. ఈ మార్పులు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హై స్కూళ్లకు వర్తిస్తాయని పేర్కొన్నారు. అన్ని మండల విద్యా అధికారులకు, ప్రభుత్వ, ఎల్బీ, కేపీజీబీవీ, మోడల్ హై స్కూళ్లు, అలాగే ప్రైవేటు విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్గదర్శకాలను పాటించకపోతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని, పాఠశాల సమయాల మార్పుల అమలును విద్యాశాఖ పర్యవేక్షించనుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఏలేటికి కమీషన్లపై ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేదు

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



- అబద్ధాల ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి
- డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**నిర్మల్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ ఎమ్మెల్యేగా గెలిచి బీజేఎల్పీ నేతగా ఎన్నికైన నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయ పబ్బం గడుపుతున్నారని డిసిసి అధ్యక్షులు వేడుమ బొజ్జు పటేల్ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆరోపించారు. గురువారం నిర్మల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి మద్దతు సర్పంచులు ఎక్కువగా గెలుచుకున్నట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని దమ్ముంటే సర్పంచ్లు జాబితాను ప్రకటించాలన్నారు. నిర్మల్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఎమ్మెల్యే రెండు సంవత్సరాల్లో నిర్మల్‌కు ఒక్క రూపాయి కొత్త నిధులు తీసుకురాలేదని గతంలో మంజూరైన అభివృద్ధి పనులను కమీషన్ల కోసం అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు సండే ఎమ్మెల్యే ఎన్నికల తర్వాత మంత్లీ ఎమ్మెల్యే ఎన్నికల పూర్తి కాగానే క్వార్టర్లు ఎమ్మెల్యేగా ప్రజలు పిలుచుకునే రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. దేవుళ్ళ పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తున్న మహేశ్వర్ రెడ్డికి త్వరలో ఆ దేవుడే రాజకీయ గుణపాఠం చెప్తారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు విశ్వసించడం వలన జిల్లాలో మెజార్టీ స్థానాలు గెలిచామన్నారు. వచ్చే మున్సిపల్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందన్నారు. సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జున్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, భీమ్ రెడ్డి, శ్రీనివాస్ సమరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కాగజ్‌నగర్‌లో
# కొండచిలువ కలకలం

**కాగజ్‌నగర్, డిసెంబర్ 18 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలో కలకలం రేగింది. ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలోని ఎస్పీఎం క్వార్టర్స్ ప్రాంతంలో భారీ కొండచిలువ కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. నివాస ప్రాంతంలో కొండచిలువ సంచరిస్తున్న దృశ్యాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు స్పందించి ధైర్యంగా, చాకచక్యంగా కొండచిలువను పట్టుకున్నారు.అనంతరం అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా, వారి సూచనల మేరకు ఆ కొండచిలువను అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలివేశారు. ఈ ఘటనతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.